నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
23 జూలై 2026

# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసన..

## నీట్ పేపర్ లీక్‌పై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో

## కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ ఆందోళన... కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం





కామారెడ్డి ప్రతినిధి జూలై 22(నినాదం): ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ సహా ప్రతిపక్ష నాయకుల అరెస్టును ఖండిస్తూ, "నీట్" పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నాయకత్వం వహించగా, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ... కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు.... కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన

తల్లాడ జులై 22(నినాదం) ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో గ్రామ స్థాయిలో రైతులకు నిర్వహించాల్సిన అవగాహన పైబుధవారం తల్లాడ రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.డి. తాజుద్దీన్ ఆధ్వర్యంలో, ఎంపీడీఓ శ్రీధర రాజు అధ్యక్షతనజరిగింది. పశుసంవర్ధక శాఖ జేడీఏ డా. బి. పురంధర్ ముఖ్య అతిథిగా హాజరై వ్యవసాయ అనుబంధ శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీఏ డా. బి. పురంధర్ మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలు, అపరాలు, మిల్లెట్స్ సాగు చేయాలని సూచించారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, పశుగ్రాస సాగు, తాగునీటి సంరక్షణపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఎంపీడీఓ శ్రీధర రాజు మాట్లాడుతూ గ్రామ సభలు, రైతు సమావేశాలు, మైక్ ప్రచారం, కరపత్రాలు తదితర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రతి రైతుకు ఎల్‌నినో ప్రభావం, నీటి సంరక్షణ ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.డి. తాజుద్దీన్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు గురువారం నుండి ప్రతి గ్రామంలో ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, నీటి పొదుపు పద్ధతులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లాడ మండలానికి సంబంధించిన ఖరీఫ్–2026 రైతు వారపు సలహా పత్రాన్ని జేడీఏ డా. బి. పురంధర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నరసింహారావు, సుధారాణి,కాళోజీ, శ్రీదేవి, రాధ, ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డి, ఇరిగేషన్ శాఖ ఎ ఈ నవ్య,ఎ ఈ అరుణ , ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ఏఈ హనుమంతు,వీరబాబు విద్యుత్ శాఖ ఏఈ ప్రసాద్ , ఏఈ కృష్ణకాంత్, పశుసంవర్ధక శాఖ డా. రాజు,నాగరాజు వరలక్ష్మి ఏపీవో కోటయ్య , ఉద్యానవన అధికారి వినోద్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు వివిధ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## నూతన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

### కొండ స్వేత సత్య యాదవ్

నారాయణపేట ప్రతినిధి, జులై 22, (నినాదం): పట్టణంలోని శాసన్‌పల్లి రోడ్డులో చాలా కాలంగా నెలకొన్న లో వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయం వంటి సమస్య లను పరిష్క రించేందుకు ఏర్పాటు చేసిన నూతన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ స్వేత సత్య యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల శాసన్‌పల్లి రోడ్డులోని స్థానికులకు నెలకొన్న విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గి, మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొందాం

### పంట కుంటలను నిర్మించుకుందాం



తిరుమలాయపాలెం, జులై 22 (నినాదం): మండల పరిషత్ ఆఫీసులో ఎల్ ని నో ప్రభావంపై మండల్ లెవెల్ కోఆర్డినేషన్ మీటింగ్ అందరూ మండల అధికారులతో నిర్వహించడం జరిగింది. గురువారం నుంచి నిర్వహించబడుతున్న గ్రామ సభలో రైతులకు ప్రజలకు రాబోయే ఎల్ ని నో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే పరిస్థితిలో ఉన్నాయని ఇట్టి విషయాన్ని ప్రతి రైతుకి పౌరుడికి తెలియజేయాలని ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ విద్యుత్ శాఖ పశు వైద్య శాఖ ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ డిఆర్డిఏ రెవెన్యూ శాఖ మరియు పంచాయతీ శాఖ గ్రామస్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు కూడా గ్రామాలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పిస్తారని మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామ్ రెడ్డి తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ రైతులు ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉన్నందున ఆరుతడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేయబడుతున్న పంట కుంటలను ఐదు ఎకరాలు లోపు ఉన్న రైతులు ఉపయోగించుకోవాలని తెలియజేసినారు మండల తహసిల్దార్ లూథర్ విల్సన్ మాట్లాడుతూ ఎలినో ప్రభావం వల్ల ఒక్క రైతులకే కాకుండా అందరికీ తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉంది కాబట్టి భూగర్భ జలాలు అడగండి పోకుండా ఆరుతడి పంటలు వేసుకొని భూగర్భ జలాలను కాపాడవలసిందిగా రైతులకు ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాబ్ ఇరిగేషన్ డీఈ హార్టికల్చర్ ఆఫీసర్ అపర్ణ వెటర్నరీ డాక్టర్స్ మరియు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ భగీరథ ఇంజనీర్స్ ఏఈఓ లు సర్పంచులు పాల్గొన్నారు

## వైన్ షాప్ చోరీ కేసు 48 గంటల్లోనే ఛేదించిన పోలీసులు



కల్వకుర్తి జులై 22 (నినాదం): కల్వకుర్తి పోలీసుల వేగవంతమైన దర్యాప్తు, అప్రమత్తతతో విద్యానగర్ కాలనీలోని శ్రీ మహాలక్ష్మి వైన్ షాప్లో జరిగిన చోరీ కేసు కేవలం 48 గంటల్లోనే ఛేదించబడింది. చోరీకి పాల్పడిన నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి అపహరించిన నగదు, డీవీఆర్‌తో పాటు నేరానికి ఉపయోగించిన పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, జూలై 19/20 అర్ధరాత్రి నిందితుడు వైన్ షాప్ వెనుక గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించాడు. అనంతరం సీసీటీవీ కెమెరాల వైర్లను కత్తిరించి, దుకాణంలోని రూ.1,75,000 నగదుతో పాటు డీవీఆర్ను అపహరించి పరారయ్యాడు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి, సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ విశ్లేషణ, నిఘా సమాచారంతో దర్యాప్తును ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా బుధవారం నిర్వహించిన వాహనాల తనిఖీల సందర్భంగా సిమ్ముల మల్లికార్జున రెడ్డి అలియాస్ చిన్న (32), గాంధీనగర్, కల్వకుర్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో అతడు నేరాన్ని అంగీకరించడంతో అతని వద్ద నుంచి రూ.1.75 లక్షల నగదు, ఒక డీవీఆర్, చోరీకి ఉపయోగించిన సుత్తి, కట్టింగ్ ప్లయర్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించింది. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితుడిని 48 గంటల్లోనే పట్టుకోవడంలో విశేష కృషి చేసిన సీఐ బి. భీమకుమార్, ఎస్ఐ ఎస్. కురుమూర్తి, సిబ్బంది బి. చిరంజీవి, ఎం.డి. నజీరుద్దీన్లను జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్, డీఎస్పీ ఎస్. వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి వారి సేవలను ప్రశంసించారు.

## రాజకీయ లబ్ధి కోసం నిరసనలు సరికాదు

### తల్లాడ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ కుమార్



తల్లాడ, జూలై 22(నినాదం): దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత. సమస్యలు ఉంటే పార్లమెంట్లో చట్టసభల్లో చర్చించి ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కారం కనుగొనాలి నిరసనల పేర్లతో విరుద్ధమైన పరిస్థితులను సృష్టించడం ఏమాత్రం సరికాదు అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెరికకిరణ్అన్నారు.అదేవిధంగా భారతీయ జనతా పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజాస్వామ్యబద్ధంగా దేశానికి సేవచేస్తుంది. దేశ సమాఖ్యత, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. ఢిల్లీలో జరిగిన పరిణామాల నేపథ్యంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులకు కొన్ని రాజకీయ పార్టీలు వారి రాజకీయ లబ్ధి కోసం మద్దతు ఇస్తున్నారని మేము భావిస్తున్నాం. దేశంలో అల్లర్లు ఉద్రిక్త పరిస్థితులు సృష్టించడం సమంజసం కాదు. ఈ యొక్క ఉద్యమంలో నిజమైన విద్యార్థులు ఉద్యమ కారులు ఎవరో తెలియని పరిస్థితి.దీనిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

# ప్రత్యామ్నాయ పంటల సాగువైపు రైతులు మళ్లాలి

## వచ్చే జూన్ వరకు త్రాగునీటికి సరిపడా నీటి వినియోగంపై కార్యాచరణ సిద్ధం

## వరి, మిర్చికి బదులుగా ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి

## వి.వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాలను పరిశీలించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





ఖమ్మం, జూలై 22(నినాదం): త్రాగునీటిని కాపాడుకుంటూ, రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కలిసి వి. వెంకటాయ పాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, గోదావరి జలాలను ఖమ్మం వైపు మళ్లించే కార్యాచరణాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ప్రతి చుక్క నీటిని జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా రైతులు ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఏప్రిల్ 2026 నుంచే అధికారులు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ రైతులు వరి సాగుపై పట్టుబడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.1977లో వచ్చిన కరువు కంటే ప్రస్తుతం వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న సూపర్ ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రమై ఉండే అవకాశముందని అన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దీని ప్రభావం పెరిగి భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉందని, త్రాగునీటి పరిరక్షణపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఖమ్మం జిల్లాకు కృష్ణా జలాలు మాత్రమే సరిపోవని, దశాబ్దాలుగా గోదావరి జలాలను తీసుకురావాలనే ప్రజల ఆకాంక్ష ఉందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి శ్రీరాముడి పేరుతో 'సీతారామ' ప్రాజెక్టుగా నామకరణం చేశామని తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాకు అందుతున్నాయని చెప్పారు.
ఇంజినీర్ల సూచనల మేరకు వైరాకు తరలించిన గోదావరి నీటిని రాజీవ్ కాలువ షట్టర్లు మూసివేసి తిరిగి ఖమ్మం వైపు మళ్లించే ప్రయోగం జరుగుతోందన్నారు. మంచుకొండతో పాటు ఇతర ఎత్తిపోతల వ్యవస్థల ద్వారా చెరువులు నింపి, మంచుకొండ ఓవర్‌ఫ్లోను మున్నేరులోకి మళ్లించడం ద్వారా ఖమ్మం నగర త్రాగునీటి అవసరాలను తీర్చే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. అవసరమైతే డీప్‌కట్ నుంచి మంచుకొండకు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించే అత్యవసర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.
సుమారు రూ.90 కోట్లతో నిర్మించిన రాజీవ్ కాలువ వల్ల రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పరిస్థితి ఏర్పడిందని, ఇది సాగునీటి రంగంలో విశేష విజయమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సూచనలు అందించి విజయవంతంగా పూర్తి చేసిన ఇంజినీర్లను ప్రత్యేకంగా అభినందించారు.పశ్చిమాసియా యుద్ధాల ప్రభావంతో బొగ్గు, గ్యాస్ కొరత ఏర్పడి విద్యుత్ సరఫరా, యూరియా ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఇది పూర్తిగా రైతుల సంక్షేమం కోసమేనని చెప్పారు. రాజకీయ ప్రేరేపణలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.
వీబీజీఆర్ఏఎం నిధులను వినియోగించి ఎన్ఎస్‌పీ కాలువల్లో పెరిగిన పొదలను తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు. ఖమ్మం నగరంలో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని, విద్యుత్ స్తంభాల సమీపంలో మొక్కలు నాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.
జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత చాలా తక్కువగా ఉందని, రాబోయే నెలల్లో వర్షాలు కురవకపోతే త్రాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశముందని అన్నారు. అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగిస్తూ వచ్చే జూన్–2027 వరకు త్రాగునీటి అవసరాలు తీరేలా కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటి వరకు గోదావరి జలాలను వైరాకు తరలించామని, ప్రస్తుతం రాజీవ్ కాలువ షట్టర్లను మూసివేసి గోదావరి నీటిని తిరిగి ఖమ్మం వైపు మళ్లించి పాలేరు రిజర్వాయర్ ను నింపే అవకాశాలను ఇంజినీర్లు, నిపుణులు పరిశీలిస్తున్నారని చెప్పారు. ఈ ప్రక్రియను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా త్రాగునీటి సమస్యను అధిగమించగలమనే విశ్వాసం ఉందన్నారు. అయితే వర్షాలు లేకుంటే వరి, మిర్చి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగు కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. నీరు కనిపిస్తున్నదని నిర్లక్ష్యం చేయకుండా అధికారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.
అనంతరం మంత్రి ఖమ్మం నగరంలోని 3, 4, 5 డివిజన్లలో యూఐడీఎఫ్ నిధులతో రూ.175 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సిఇ ఇర్రిగేషన్ శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, డిపిఓ రాంబాబు, వివి పాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ కేబుల్ చోరీ కేసును ఛేదించిన రామారెడ్డి పోలీసులు

### నలుగురు నిందితుల అరెస్ట్... కామారెడ్డి డి.ఎస్.పి మధుసూదన్



కామారెడ్డి రూరల్,జూలై 22 (నినాదం): కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీసుల చాకచక్యంతో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లో దొంగతనానికి పాల్పడిన నలుగురు నిందితుల అరెస్ట్ – చోరీ సొత్తు స్వాధీనం.రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం.156/2026,అండర్ సెక్షన్.331(3),305(a) బి.ఎన్.ఎస్ కేసులో పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి,బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లో దొంగతనానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి,చోరీకి గురైన కేబుల్ వైర్ బండిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ నెల 18-07-2026న రెడ్డిపేట గ్రామ సమీపంలోని స్వయంభూశ్వరి ఆలయం వద్ద ఉన్న బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్ వైర్లను చోరీ చేశారు.ఈ ఘటనపై బీఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికాం అధికారి నల్లవెల్లి శ్రీధర్ ఫిర్యాదు చేయగా రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా 22-07-2026న జగదాంబ తండా జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వస్తున్న టాటా ఏస్ వాహనాన్ని పోలీసులు ఆపేందుకు ప్రయత్నించగా,అందులోని వ్యక్తులు పారిపోవడానికి యత్నించారు.వెంటనే పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకుని విచారించగా,బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లో కేబుల్ వైర్లు చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు.వారి వద్ద నుండి చోరీకి గురైన కేబుల్ వైర్ బండిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల వివరాలు.**

1.పుప్పాల కిరణ్ కుమార్,ఇసాయిపేట్,రామారెడ్డి,2.కల్లెం సతీష్,3.పార్టం గాబ్రియల్, 4.గంగారాం పై ముగ్గురు నిందితులు మెదక్ జిల్లాకు చెందినవారు.నిందితులను గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా రిమాండ్ విధించడం జరిగింది.ప్రజలకు విజ్ఞప్తి ప్రభుత్వ ఆస్తుల దొంగతనాలు,విధ్వంసక చర్యలు లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని రామారెడ్డి పోలీసులు కోరుతున్నారు.




## ఆగస్టు 1న తపస్ మహాధర్నా

### గోడ పత్రిక ఆవిష్కరణ

నారాయణపేట ప్రతినిధి, జులై 22, (నినాదం): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధన కోసం ఆగస్టు 1న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహాధర్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నరసింహ తెలిపారు. జాజాపూర్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కేంద్రం వద్ద జరిగిన మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సమస్యల సాధన కోసం అనేకసార్లు విన్నవించిన ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే దశల వారి ఉద్యమ కార్యాచరణకు పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పిఆర్సి వెంటనే ప్రకటించాలని, ఆరు డీఏలు విడుదల చేయాలని,సిపిఎస్ విధానం రద్దు పరిచి పాత పెన్షన్ అమలు చేయాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, కేజీబీవీ ఉపాధ్యా యులకు ఎంటిఎస్ అమలు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ తో ఈ మహాధర్న చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి మహాధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయు లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షులు నగేష్ ధన్వాడ మండల అధ్యక్షులు సురేష్ బాబు మక్తల్ మండల అధ్యక్షులు నర్సింలు దామరగిద్ద మండల ప్రధాన కార్యదర్శి కరుణాకర్ తపస్ జిల్లా మండల బాధ్యులు పాల్గొన్నారు.



## కెటిఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన పెరిక మణికంఠ (అయ్యప్ప)

తల్లాడ జూలై 22(నినాదం): హైదరాబాద్ నందీనగర్ కేటీఆర్ నివాసం లో బుధవారం తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ కు చెందిన సర్పంచ్ కుమారుడు మణికంఠ (అయ్యప్ప )కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ నెల 24 వ తేదీన కేటీఆర్ జన్మదినం సందర్భంగా అడ్వాన్స్ గా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు. కేటీఆర్ అయ్యప్ప తో కొద్దిసేపు తల్లాడ పట్టణానికి సంబంధించిన ఇటీవల సర్పంచ్ ఎన్నికల గెలుపు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో తల్లాడ లో బి ఆర్ ఎస్ పార్టీ బలంగా ఉండే విధంగా యూత్ అందరూ కృషి చేయాలని కోరారు.



## పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు

బోధన్ ప్రతినిధి, జులై 22(నినాదం): పచ్చని చెట్లు– ప్రగతికి మెట్లు అని లయన్స్ రీజినల్ చైర్మన్ తన్నీరు సుబ్బారావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ శ్రీహరిసేవ ఆధ్వర్యంలో ఎడ్లపల్లిలోని లైన్స్ వృద్ధాశ్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు కొత్తపల్లి నవిత, కోశాధికారి తన్నీరు రాజ్యలక్ష్మి, సభ్యులు మంజూష,తదితరులు పాల్గొన్నారు.

నినాదం
గురువారం, తెలంగాణ
23 జులై 2026
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక దాశరథి

### ఘనపురం మోడల్ స్కూల్‌లో ఘనంగా జయంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** తెలంగాణ ఆత్మగౌరవాన్ని "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే అమర వాక్యంతో ప్రపంచానికి చాటిచెప్పిన మహాకవి, అభ్యుదయ కవి దాశరథి కృష్ణమాచార్య జయంతిని ఘనపురం మోడల్ స్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరుగుతున్న తెలుగు, బయాలజీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలో దాశరథి చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఈ. తిరుపతి, తెలుగు, బయాలజీ ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈ. తిరుపతి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై 22న దాశరథి జయంతిని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఆయన సాహిత్య స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. జయశంకర్ సారస్వత సమితి అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షరాయుధంతో పోరాడిన గొప్ప సాహితీవేత్త దాశరథి కృష్ణమాచార్య అని కొనియాడారు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన చూపిన మార్గంలో నేటి తరం ముందుకు సాగాలని సూచించారు. రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, దాశరథి రచించిన 'అగ్నిధార', 'రుద్రవీణ', 'తిమిరంతో సమరం' వంటి కావ్యాలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. 'తిమిరంతో సమరం' గ్రంథానికి 1974లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించిందని గుర్తుచేస్తూ, మహబూబాబాద్ జిల్లాకు దాశరథి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆయన దాశరథి కవితలను చదివి వినిపించారు. బయాలజీ డీఆర్‌పీ బొక్క ప్రభాకర్ రెడ్డి మాతృభాష గొప్పదనాన్ని చాటిచెప్పే కవితను వినిపిస్తూ, దాశరథి పీడిత ప్రజల గొంతుకగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత పాకాల శ్రీనివాస్ రెడ్డి, సంగోజు సతీష్, తెలుగు జిల్లా రిసోర్స్ పర్సన్స్ బైరి నరసింహస్వామి, కట్ట సుధాకర్, చంద్రమౌళి, రాజు నాయక్, నలగొండ సురేష్, రాజయ్య, రాజబాబు, భాస్కర్, వీరశర్మ, పూర్ణశర్మ, కుసుమ కుమారి, సంజీవ్, పరం సింగ్, జ్యోతి, కవిత, కుర్రి శ్రీనివాస్, శ్రీధర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.


## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా చలో లోక్ భవన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి భువనగిరి, జూలై 22 (నినాదం):** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అప్రజాస్వామిక అరెస్టుకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్ లోని లోక్ భవన్ వద్ద నిర్వహించిన 'చలో లోక్ భవన్' కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి ప్రజాస్వామ్యవాదిపై ఉన్న బాధ్యత అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ సహించదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , నిరసన కార్యక్రమంలో పాల్గొని పోలీసులు అదుపులోకి తీసుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు ఎమ్మెల్యే మందుల శామ్యూల్ కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో నీటిని తొలగిస్తే కఠినచర్యలు

### ఐబీ డీఈ జనార్ధన్



**వేములపల్లి, జూలై 22(నినాదం):** వేములపల్లి మండల పరిధిలోని గ్రామ చెరువుల నుంచి అక్రమంగా నీటిని తొలగిస్తే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని ఐబీ డీఈ జనార్ధన్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని వేములపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల రెండు చెరువుల నుంచి నీటిని బయటకు వదలకుండా చూడాలని కోరుతూ సర్పంచ్ పుట్టల సందీప్‌కుమార్‌కు ప్రజా నోటీసు అందజేశారు. ఈ క్రమంలో ఐబీ డీఈ జనార్ధన్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వర్షాలు కురవకపోవడంతో చెరువులు నిండే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. దీనివల్ల నిల్వలు గణనీయంగా పడిపోయి నీటి కొరత తీవ్రస్థాయికి చేరిందని చెప్పారు. రాబోయే కాలంలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్తగా చెరువుల నుంచి నీటిని తొలగించడం, మోటార్ల ద్వారా వ్యవసాయ అవసరాలకు తోడుకోవడం పూర్తిగా నిషిద్ధమని ఆంక్షలు విధించారు. ఆయకట్టు కింద రైతులు వరి విస్తీర్ణాన్ని వీలైనంత తగ్గించుకుని తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. నిబంధనలను ధిక్కరించి ఎవరైనా నీటిని తోడేందుకు పూనుకుంటే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని అప్రమత్తం చేశారు. భూగర్భ జలాల పరిరక్షణతో పాటు తాగునీటి ఎద్దడిని నివారించడానికి గ్రామస్తులు, నీటి వినియోగదారుల సంఘం సభ్యులు నీటిపారుదల శాఖకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐబీ అధికారులతో పాటు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సిడిఏలను వెంటనే విడుదల చేయాలి: తపస్

**అమరచింత, జూలై 22, (నినాదం):** పిఆర్సి డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని తపస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కృష్ణ డిమాండ్ చేశారు. మేరకు బుధవారం ఆత్మకూరు పట్టణంలోని జెడ్ పి హెచ్ స్ పాఠశాల ఆవరణలో కాంప్లెక్స్ హెచ్ఎం



బాలస్వామి, ఎంఈఓ శ్రీనివాసులు తపస్ మండల అధ్యక్షులు ఉమా శంకర్ మాట్లాడుతూ పి ఆర్ సి డి ఏ లను విడుదల చేయడంలో నిర్లక్ష్య వహించడా నికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమస్యల సాధన కోసం ఆగస్టు 1వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ధర్నాకు సంబంధించిన గొడవ పత్రికలను విడుదల చేశారు. ఈ ధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ శాంతన్న నారాయణ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమెరికా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

### అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐకేఎస్ ఏఐఏడబ్ల్యూయు నిరసన

**అమరచింత, జూలై 22, (నినాదం):** భారత్ అమెరికా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని ఐకేఎస్ ఏఐఏ డబ్ల్యూ యు నాయకులు భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అమరచింతలోని అంబేద్కర్ విగ్ర హం మొదలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చంటి మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమెరికా, యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్, న్యూజిలాండ్ తదితర దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ( ఎఫ్ టి ఏ ఎస్) భారత వ్యవసాయం, గ్రామీణ




ఆర్థిక వ్యవస్థ, పాడి పరిశ్రమ, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, సూక్ష్మ--చిన్న--మధ్య తరహా పరిశ్రమలు ( ఎం ఎస్ ఎం ఈ ఎస్) మరియు దేశ ఆహార భద్రతకు తీవ్రమైన ముప్పు వారన్నారు. భారీ సబ్సిడీలు పొందిన విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు భారత మార్కెట్‌ను ఆక్రమించడం, దేశీయ పంటలకు గిట్టుబాటు ధరలు పడిపోవడం, రైతుల జీవనోపాధి నాశనం కావడం, విత్తనాలపై బహుళజాతి కంపెనీల గుత్తాధిపత్యం పెరగడం, నిరుద్యోగం అధికమవడం వంటి పరిణామాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రానున్న రోజుల్లో ఈ ఒప్పందాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతులను సమీకరించి పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంజిరెడ్డి రాజు శ్రీను వెంకన్న రాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు నిశాంత్ డివైఎఫ్ఐ మండల నాయకులు కరుణాకర్ షారుక్ రాజిక్ తప్పు ప్రెస్ శ్రీను అంజి ఇస్మాయిల్ జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్

- జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా
- పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్

**కుత్బుల్లాపూర్, జులై 22 (నినాదం) :** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27 న "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్‌లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్ధత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ



స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలని అన్నారు. పాత్రికేయ సంఘాలకు,జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. పాండురంగారవు, పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు రైతులకు అవగాహన సదస్సు



**మహాదేవపూర్ జులై 22, (నినాదం);** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పట్టు పరిశ్రమ కార్యాలయంలో పట్టు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారి రజిత, జెడి అనసూయ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వివిధ రకాల రాయితీలు అందిస్తుందని పట్టు పరిశ్రమ (సెరికల్చర్) ను ప్రోత్సహించడానికి రైతులకు తోటల పెంపకం, పట్టుపురుగుల యాజమాన్య పద్ధతులపై పట్టు పరిశ్రమ శాఖ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని వారు వివరించారు. రైతులు సాగులో సేంద్రియ ఎరువుల వాడకం, ప్రభుత్వ రాయితీలు ఆధునిక పెంపకం పద్ధతులపై, పట్టు పరిశ్రమ ద్వారా వచ్చే ప్రయోజనాలు అందుబాటులో ఉన్న రాయితీలను సద్వినియోగం చేసుకొని లాభాలు పొందాలని వారు తెలిపారు. ప్రభుత్వం పట్టుపురుగుల పెంపకానికి అవసరమైన షెడ్ల నిర్మాణం, పరికరాలు మరియు మల్బరీ మొక్కల పెంపకానికి సబ్సిడీలు ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు. రాయితీల కోసం మీ జిల్లాలోని సహాయ పట్టు పరిశ్రమ శాఖ అధికారిని సంప్రదించాలని తెలిపారు. అనంతరం 24 మంది రైతులకు పంపులు, జీవనసుధ పిచికారి మందను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఏడి తిరుపతిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్ తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## దుండిగల్‌లో ప్రజాసమస్యలపై పాదయాత్ర





**కుత్బుల్లాపూర్, జులై 22 (నినాదం):** 296 డివిజన్ దుండిగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ సభ్యులు లద్దిపీర్ల నర్సింగ్ రావు గౌడ్, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఆకుల ప్రేమ్ కుమార్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ ఏఈ సురేందర్ నాయక్, శానిటేషన్ ఏఈ అశోక్ కుమార్ తో కలిసి గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలు, రోడ్ల మధ్యలో అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు, రోడ్లపై ఏర్పడిన గుంతలు, మలిపెద్ది బస్తి వెనుక ఉన్న కందకం కట్టుకాలువ సమస్య, కొరివి బస్తిలో బోర్ ఫ్లషింగ్ సమస్య, డ్రైనేజీ మ్యాన్‌హోల్స్, అవుట్‌లెట్స్, నీటి నిల్వలు తదితర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పండుగ శ్రీశైలం ముదిరాజ్, ఉదయ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, సిరగల్ల బాబు, ఆకుల మధుసూదన్, ఏలూరి నవీన్ గౌడ్, ఏలూరి సాయ్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై దాడిని ఖండించిన వర్షిత్

**ఆమనగల్లు, జూలై 22(నినాదం):** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దాడిని బీఆర్ఎస్వీ నాయకుడు మీసాల వర్షిత్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్షిత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని, వారిపై బలప్రయోగం చేయడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల గొంతు నొక్కడం మానేసి, సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.




## భువనగిరిలో తాగునీటి ఎద్దడి నివారించాలని బీఆర్ఎస్ ధర్నా




**యాదాద్రి భువనగిరి, జూలై 22 (నినాదం):** భువనగిరి మున్సిపాలిటీలో నీటి సరఫరా చేసే పైప్ లైన్ రిపేరు లీకేజీ లు జరగడంతో గత నాలుగు రోజులుగా త్రాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. పట్టణ సమస్య నిర్లక్ష్యంతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాలకులు పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళి బిందెలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం నీటి ఎద్దడి లేని ప్రాంతాలలో నామమాత్రంగా జనరల్ ఫండ్ నుండి చేతి పంపులు బోర్లు వేయించారని నీటి కొరత ఉన్న ఏరియాలో నీటి సరఫరా లేక పట్టణంలో అనేక వార్డ్ లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భువనగిరి మున్సిపాలిటీలో కనీసం నీటి సరఫరా చేయలేని పాలకులు మాకెందుకు అంటూ నిరసనగళం విప్పారు. భువనగిరి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో డిమాండ్ సరిపడా త్రాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్, నాకోటి నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి. మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సర్వే ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**ఆమనగల్లు, జూలై 22(నినాదం):** కడ్తాల్ మండల పరిధిలోని టాక్రాజుగూడలో భూ భారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూ సర్వే, రీ-సర్వే ప్రక్రియను ఎటువంటి పక్షపాతం లేకుండా, పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. భూ యజమానులందరికీ న్యాయం జరగాలని, ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ రామ్‌రెడ్డి, ఎమ్మార్వో జయశ్రీతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును కాపాడుకోవాలి

### నేమూరి శ్రీధర్ గౌడ్



**అల్వాల్, జూలై 22 (నినాదం):** అర్హతులైన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగస్వాములు కావాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి శ్రీధర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం కానాజీ గూడ లో 15 రోజులుగా 18 బూతుల సర్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని మంచిస్పందన వస్తుం దని నిర్వాహకులు నేమూరి శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే బాధ్యత కార్యకర్తలపై బి ఎల్ వో లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,కల్లేపల్లి సంపత్, సురేష్, సురేష్ రెడ్డి, మురళి గౌడ్, కన్నా, ముత్యాలు, శంకర్, అమృత శ్రీలత బిఎల్ఓలు విజయ కుమార్, శివకుమార్, ఉషారాణి, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

 నినాదం
గురువారం 23 జులై 2026
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# రైతు సంక్షేమమే నా ధ్యేయం

**సుద్దాల పీఏసీఎస్ పగ్గాలు చేపట్టిన అన్నాడి భాస్కర్ రెడ్డి**

**పారదర్శక పాలనతో పిఏసిఎస్ ను ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దుతాం**

**అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి**





**సుల్తానాబాద్, జూలై 22 (నినాదం):** సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీ ఎస్) అ ధ్యక్షుడిగా అన్నాడి భాస్కర్ రెడ్డి బుధవారం ఘ నంగా బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గ స భ్యుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కు సభ్యులు, రైతులు, అభిమానులు పూలమాల లు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా అన్నాడి భాస్కర్ రెడ్డి మా ట్లాడుతూ రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్య మని స్పష్టం చేశారు. సహకార సంఘం ద్వారా రైతులకు నాణ్యమైన, పారదర్శక మైన సేవలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. రైతుల అవ సరాలకు అనుగుణంగా సంఘం సేవలను మరిం త విస్తరించి, ప్రతి రైతుకు సహకార సంఘం అండ గా నిలిచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నా రు. పాలకవర్గ సభ్యులందరి సహకారంతో సంఘా న్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పారదర్శక పాల న అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. రైతుల విశ్వాసాన్ని నిలబెట్టు కుంటూ సహకార సంఘా న్ని జిల్లాలోనే ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో సతీష్ తోపాటు పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తది తరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందన లు తెలియజేశారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలనీ ప్రజా సంఘాల డిమాండ్**



**మంథని జూలై 22 (నినాదం):** మంథని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుత ంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు యువతపై పోలీసుల దాడిని ఖండి స్తూ బుధవారం నిరసన చేశా రు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయ కులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ చీూా నీ రద్దు చేయాలి అని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర విద్యార్థులు యువత శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై విచక్షణ రహితంగా పోలీసుల దాడి చేయడం ఖండిస్తున్నామని అన్నారు. విద్యార్థులపై టి ఆర్ గ్యాస్ వాటర్ కెనాన్లు రబ్బర్ బుల్లెట్లు ఉపయోగిస్తూ అతి కిరాతకంగా ఉద్యమాన్ని అణిచివేయడాన్ని దారుణమైన చర్య అని నీట్ పేపర్ లీక్ అయితే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాల్సిన కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయకుండా ఉండడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యాశాఖ మంత్రిని వెనకేసుకుని రావడం విచారకరమని అన్నారు. యువకులు విద్యార్థులు గత కొంతకాలం నుండి రాజీనామా చేయాలని డిమాండ్ చేసినప్పటికీ ప్రధాని మౌనంగా ఉండడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. ధర్మం తప్పిన ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. నీట్ పేపర్ లీకేజ్ నీట్ విద్యార్థుల ఆత్మహత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున దేశవ్యాప్త ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ నాయకులు అఖిల్,మహేందర్, రణధీర్ ,మనోజ్ ,సాయి కిరణ్, రామ్ చరణ్ ,పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**నిర్మల్లో కాంగ్రెస్ నాయకులు నిరసన**



**నిర్మల్ ప్రతినిధి, జూలై 22 ( నినాదం):** ఢిల్లీలో నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విద్యార్థులకు మద్దతుగా ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు తీవ్రంగా విమర్శించారు. రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కూచాడి శ్రీహరి రావు మాట్లాడుతూ.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం, ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకుడిని అరెస్టు చేయడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలపై గళమెత్తే హక్కు ప్రతి నాయకుడికీ ఉందని, అలాంటి స్వరాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ నిర్వహించాలని, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ని వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీ అరెస్టుపై కాంగ్రెస్ నిరసన

**బినీట్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి**



**మంచిర్యాల, జులై 22 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టు ను నిరసిస్తూ మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ పార్కులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధుకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రజా సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీ ని కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వా మ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ అంశంపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనపై పోలీసులు లాఠీచార్జి చేయడం దురదృష్ట కరమని పేర్కొన్నారు. ప్రతివ క్షాల గొంతు నొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, రైతులు, యువత, నిరుద్యోగులు, మహిళల సమస్యలపై ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీపై చర్యలు తీసుకుం టోందని ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీ నామా చేయా లని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడిసెల్లో నివసించే వారి జాబితా రీసర్వేను వేగంగా పూర్తి చేయాలి

**ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, జులై 22 (నినాదం) :** జిల్లాలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులకు ప్రత్యామ్నా య పంటల సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్‌తో కలిసి మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో గుడిసెలు, టార్పాలిన్ షెడ్లలో నివసిస్తున్న కుటుంబాలపై క్షేత్రస్థాయిలో మరోసారి సమగ్ర సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ప్రస్తుతం గుడిసెల్లో నివసించే వారికే ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న వారికి సంబంధించి ఇప్పటికే గుర్తించిన 1367 కుటుంబాల జాబితాపై ప్రభుత్వం రీ-సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినందున, ఎంపీడీవోలు, వెరిఫికేషన్ అధికారులు ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఈ ఏడాది జిల్లాపై ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని, ప్రస్తుతం వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించి వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలైన కందులు, పెసర్లు, మినుములు, వేరుశెనగ, కూరగాయలు తదితర పంటల సాగుపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఉద్యాన పంటలు ఆయిల్ పామ్ ఇతరత్రా వాటిని కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి రోజు కనీసం రెండు గ్రామాల్లో రైతు అవగాహన సమావేశాలు నిర్వహించాలని, వర్షాధార వ్యవసాయంపై పూర్తిగా ఆధారపడకుండా రైతులను చైతన్యపరచాలని కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఒక సవాలుగా స్వీకరించి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వర్షాధార పంటలు వేసి రైతులు నష్టపోకుండా వారిని అవగాహన కల్పించి రక్షించాలని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, హౌసింగ్ పీడీ విఠోబా, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి విజయభాస్కర్, పంచాయతీ అధికారి రఘునాథ్ రెడ్డి, మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఏఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతకు సమన్వయంతో చర్యలు వేగవంతం చేయాలి

**ప్రమాదాల నివారణకు 60 రోజుల్లో శాశ్వత చర్యలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్, జులై22(నినాదం):** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రవాణా, పోలీస్, రహదారులు--భవనాల శాఖ, ఆర్టీసీ, భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు పాల్గొన్నారు. వర్షాకాలంలో రహదారులపై నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, గుంతలను వెంటనే పూడ్చి దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వేగనిరోధకాలు, ప్రతిఫలకాలు, హెచ్చరిక బోర్డులు, రహదారి గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు. మలుపులు, వంతెనల వద్ద స్పష్టమైన హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలని తెలిపారు. నగరంలోని ప్రధాన రహదారులపై వీధి దీపాల నిర్వహణను మెరుగుపరచాలని, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపు, నిఘా, గస్తీ, వేగ నిర్ధారణ పరికరాలు, నిఘా కెమెరాలు, సూచిక బోర్డులు, అత్యవసర కాల్ బాక్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఎత్తైన విద్యుత్ దీపాలు, నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి, ఈ పనులను 60 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి రవాణా శాఖ, పోలీస్ శాఖ, భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణ చర్యలను పరిశీలించాలని సూచించారు. జాతీయ రహదారుల టోల్‌ఫ్రీ సహాయ సంఖ్య 1033పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, గత నెలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గాయని పేర్కొన్నారు. వర్షాకాలంలో వాహనాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వాహనదారులకు సూచించారు. సమావేశంలో ఎన్టీఆర్ విగ్రహం, పద్మానగర్ జంక్షన్‌తో పాటు నీరు నిలిచే, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే కరీంనగర్--వరంగల్ జాతీయ రహదారి పనులు సుమారు 95 శాతం పూర్తయ్యాయని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు వివరించారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని కేంద్ర మంత్రుల దిష్టిబొమ్మ దగ్ధం



**జమ్మికుంట, జూలై 22 (నినాదం) :** నీట్ పరీక్ష పత్రాలు పరీక్ష సమయానికి ముందే విడుదలై లక్షలాది మంది విద్యార్థులు జీవితాలతో చెలగాట మాడుతున్న భారతీయ జనతా పార్టీ,కేంద్ర ప్రభుత్వం నిరసనగా ఢిల్లీ లోని జంతర్ మంతర్ రోడ్ లో ప్రజాస్వామిక బద్ధంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీస్ బలగాలను ఉపయోగించి విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి వారిపై బాష్ప వాయువు విడుదలచేసి వారిపై విచక్షణా రహితంగా దాడి చేసినందుకు నిరసనగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ వారి సహోదరి ప్రియాంక గాంధీ ల అక్రమ అరెస్టుకు నిరసిస్తూ హుజరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేసి ప్రధాని మోడీ హోం శాఖ మంత్రి అమిత్ షా విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉమ్మడి సందీప్, ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను అరెస్ట్ చేయడం సరి కాదు అన్నారు నీట్ పరీక్ష పత్రాల లీక్ కి బాధ్యత వహించాల్సిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని బర్తరఫ్ చేయకుండా పార్టీ నుండి సస్పెండ్ చేయకుండా నిరసన తెలిపే వారిని అరెస్ట్ చేయడం వారిపై పోలీస్ బలగాలని ఉపయోగించి లాఠీ ఛార్జ్ చేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సజ్జు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు పసునూటి అన్వేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, బాలసాని సుమన్, సందీప్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శులు బండ నవీన్ , శనిగరపు తరుణ్ , నాయకులు గుండేటి మహేష్ బాబర్ అభిలాష్ బన్నీ తదితరులు పాల్గొన్నారు

## భగత్‌నగర్ దోపిడీ కేసును త్వరగా ఛేదించి బాధితులకు న్యాయం చేయాలి

**నిందితుల అరెస్టు, సొత్తు రికవరీపై పోలీసులపై విశ్వాసం**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ మేయర్, సునీల్ రావు**



**కరీంనగర్, జులై22(నినాదం):** కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్‌లో జరిగిన దోపిడీ ఘటన బాధితులను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్ రావు బుధవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంట్లో ముగ్గురు మహిళలు, ఓ వృద్ధుడు మాత్రమే ఉన్న సమయంలో దొంగలు ఇంట్లోకి చొరబడి వారిని భయభ్రాంతులకు గురిచేసి, మహిళ నోటిలో గుడ్డలు కుక్కి బంధించి, బీరువాలు పగులగొట్టి బంగారం, నగదును అపహరించారని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం సుమారు 50 తులాల బంగారం, చిట్టీల ద్వారా వచ్చిన సుమారు రూ. 20 లక్షల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించి, వెంటనే కరీంనగర్ పోలీసు కమిషనర్‌తో మాట్లాడి నిందితులను త్వరగా అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు యాదగిరి సునీల్ రావు తెలిపారు. పోలీసు కమిషనర్ కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. సీసీటీవీ దృశ్యాలు, దొంగల సంభాషణ తీరు తదితర ఆధారాలపై పోలీసులు అన్నికోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని, ఒకటి రెండు రోజుల్లోనే కేసును ఛేదించి బాధితులకు న్యాయం చేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేలా పోలీసులు సమర్థంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాంపల్లి రేణుక, శ్రీనివాస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనమెత్తిన జమ్మికుంట

**భక్తి శ్రద్ధలతో ఘనంగా బీరన్న ఉత్సవాలు**

**భారీగా తరలివచ్చిన కురుమ కులస్తులు**





**జమ్మికుంట, జూలై 22 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో బుధవారం కురుమ కులస్తులు ఘనంగా బీరన్న ఉత్సవాలను నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని కురుమ కులస్తులు ఉదయం నుండి వీరన్న ఉత్సవాలకు సకల ఏర్పాట్లు చేసుకొని భక్తిశ్రద్ధలతో బోనాలు వండుకొని మహిళలు ఆ బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల మధ్య స్వామివారికి బోనాలను సమర్పించారు. మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్ గ్రామ సమీపంలో గల బీరన్న ఆలయ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో స్వామివారి విగ్రహాలను ఆవుపాలతో శుభ్రపరచి బోనాలను సమర్పించారు. అనంతరం స్వామివారికి గొర్రె పొట్టేళ్లను బలిచ్చి నైవేద్యం అందించారు. ఈ సందర్భం గా పెరిక కుల నాయకులు జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం శ్రావణమా సం ముందు వచ్చే ఏకాదశి పండగ రోజు బీరన్న ఉత్సవాలను కురుమ గొల్ల కులస్తులు అందరూ కలిసి అట్టహాసంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరన్న ఉత్సవాలకు భారీగా ఏర్పాటు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో ఆ స్వామి వారి ఆశీస్సులతో దాతల సహకారం తోపాటు ప్రభుత్వ నిధులతో బీరన్న ఆలయాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వందలాదిమంది మహిళా భక్తులు బోనాలు ఎత్తుకొని స్వామివారికి సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ శ్రీనివాస్ దయ్యాల సుధాకర్ నీలా కుమార్ గౌడ కుమారస్వామి నరికే సమ్మయ్య తో పాటు ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ జావీద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మాజీ కౌన్సిలర్లు పాతకాల రమేష్ గాజుల భాస్కర్ గుడ్డి సామ్రాజ్యం ఏ గీత అశోక్ నరిగే సదయ్య ఆర్ఎస్ శ్రీనివాస్ కంచె అనిల్ ఎల్లవేణి బాలరాజు రాజేందర్ పరుశు రాం శంకర్ కొరియా రవి ఎగ్గుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 23 జూలై 2026








# కొత్తకొండలో వరుణ యాగం చేసిన మంత్రి

### రాష్ట్ర శ్రేయస్సు కోసం వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి జూలై 22 (నినాదం):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలపై నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాకతీయుల కాలం నాటి ప్రసిద్ధ కొత్తకొండ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఘనంగా వరుణ యాగం, యజ్ఞయాగాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 కలశాలతో మహాభిషేకం చేసి, వరుణ యాగం, యజ్ఞయాగాలు నిర్వహించి రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కాకతీయుల కాలం నాటి ఈ ఆలయం ఎంతో మహిమాన్వితమైనదని, ఈ ప్రాంత ప్రజలకు విశేష విశ్వాసం కలిగిన పుణ్యక్షేత్రమని అన్నారు. ఇక్కడ వరుణ యాగం నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నప్పటికీ, భగవంతుడిపై విశ్వాసంతో తెలంగాణ వ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో వరుణ యాగాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. తాను హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రిగా బోనాల పండుగ సందర్భంగా నగరంలోని దేవాలయాల్లో కూడా అమ్మవారిని దర్శించుకుని మంచి వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో నిర్వహించిన ఈ వరుణ యాగం ద్వారా తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతుల పంటలు పుష్కలంగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**భీమదేవరపల్లి జూలై 22 (నినాదం):** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండల కేంద్రంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. భీమదేవరపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అనారోగ్యంతో చికిత్స పొందిన పలువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాయకులు అందజేశారు. పోలు సదానందంకు రూ. 60 వేలు, మాచర్ల రజనీకాంత్‌కు రూ. 60 వేలు, మార్పాటి లక్ష్మికి రూ. 60 వేలు, పోలు కొమురయ్యకు రూ. 38 వేలు, వేముల మల్లయ్యకు రూ. 33 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన ఆర్థిక సహాయం అందుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు డబ్బా శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మాచర్ల సదానందం, వార్డు సభ్యుడు చాగంటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పచ్చునూరి కరుణాకర్, పోలు కొమురయ్య, పిట్టల మొగిలి, కొదురుపాక బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీ చార్జ్ పై భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు

### ప్రధాని నరేంద్ర మోడీ, ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలు దగ్ధం



**జమ్మికుంట, జూలై 22 (నినాదం) :** లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జరిగిన దాడిని నిరసిస్తూ టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను జమ్మికుంట పట్టణంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయడం, ప్రశ్నించే స్వరాలపై దాడులు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. రాజకీయ విభేదాలు ప్రజాస్వామ్యంలో సహజమని, వాటికి సమాధానం హింస, బెదిరింపులు, దాడులు కావన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గ జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఈ ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో చట్ట పరిపాలన అందరికీ సమానంగా ఉండాలని, ప్రతిపక్ష నాయకుల భద్రతను కూడా ప్రభుత్వం నిర్ధారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగురి సదయ్య , జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్స్ ఒగ్గు రమేష్, శ్రీపతి స్వర్ణలత నరేష్ , పాతకాల మౌనిక అనిల్ , చంద రాజు , ఎగితా సుజాత అశోక్ , మాచర్ల రాజు , యట్ల సునీత అశోక్, కుతాడి తిరుపతి, ముద్దామల్ల రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్ రావు ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దొడ్డే శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాని ,లింగ రావు,పూదరి శివ కుమార్ గౌడ్, సలీం ,మండ అశోక్ ఆడెపు కిరణ్ దొగ్గల భాస్కర్ శ్రీనివాస్ పాత ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కుమ్మరి శ్యామ్,సజ్జద్ మొహ్మద్ మరియు సన్నీ, రాజ్ కుమార్, జఫ్ఫానియా గుర్రం ప్రవీణ్ చెంచాల శ్రీనివాస్ ఎగ్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ ముల్కనూర్‌లో ధర్నా

**భీమదేవరపల్లి జూలై 22 (నినాదం):** ఢిల్లీలో నీట్ పరీక్ష వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం, విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జిని ఖండిస్తూ ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద చేపట్టిన నిరసనలో నాయకులు కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా అనేక మంది నిరుద్యోగ యువత తీవ్ర మనోవేదనకు గురయ్యారని, ఈ ఘటనపై న్యాయం కోరుతున్న




విద్యార్థులు, యువతపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనం వాంగ్‌చుక్‌ను అరెస్టు చేయడాన్ని ఖండించిన నాయకులు, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, లాఠీచార్జిలో గాయపడిన వారికి నష్టపరిహారం అందించాలని, విద్యార్థులపై నమోదైన కేసులను ఎత్తివేయాలని, నీట్ పరీక్షల్లో లీకేజీలను అరికట్టేలా సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, జేఏసీ భీమదేవరపల్లి మండల చైర్మన్ డ్యాగల సారయ్య, ఎంఆర్పీఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘం, సీపీఐ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, యువత, కార్యకర్తలు పాల్గొని నిరసనను విజయవంతం చేశారు.

# తెలంగాణ సాహిత్యానికి శిఖరం దాశరథి

**హైదరాబాద్, జూలై 22 (నినాదం):** తెలంగాణ సాహిత్యానికి దాశరథి రచన శిఖరాయమాన స్థితిని కల్పించిందని హెచ్‌సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు వ్యాఖ్యానించారు. బుధవారం సాయంత్రం దాశరథి కృష్ణమాచార్య 101 వ జయంతి కార్యక్రమాన్ని హెచ్ సియు, తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించారు. దాశరథి కృష్ణమాచార్య తెలంగాణ కోసం చేసిన ఉద్యమాన్నీ, ఆయన రచనలను వివరించి, ఆ కవిత్వంలో గల చైతన్యాన్ని ఆచార్య పిల్లలమర్రి రాములు వివరించారు. అనేక రచనల ద్వారా,ఉర్దూ అనువాదాల ద్వారా , యాత్రాస్మృతి లాంటి ఇతర రచనల ద్వారా దాశరథి కవితాశక్తిని,తెలుగు రాష్ట్రాల పోరాటపటిమను తెలుసుకోవచ్చుననీ, ఆయన రచనలు తెలుగులో ఉత్తమకవిత్వానికి నిదర్శనాలుగా నిలుస్తాయని, భారత స్వాతంత్ర్యం, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రజలు పొందిన అనుభవాలను దాశరథి రచనల్లో చూడవచ్చుననీ




ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. దాశరథి పాటలను ఆచార్య పి. వారిజారాణి రాగయుక్తంగా వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వంగరి త్రివేణి దాశరథి కవిత్వం లోని విశేషాలను,



ఆచార్య భూక్యాతిరుపతి, డా. పి. విజయ్ కుమార్, డా. బాశెట్టి లత తదితరులు దాశరథి కవిత్వాన్ని, వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అమ్ముతూ పట్టుబడిన వ్యక్తి పై కేసు నమోదు

### అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవు సీఐ మన్మథ కుమార్



**మునుగోడు, జులై 22 (నినాదం):** మునుగోడు నియోజకవర్గ, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్ప ల్ మండలం, పెద్ద కొండూరు గ్రామంలో, కుండ బోయిన లాలు ప్రసాద్, తండ్రి అంజయ్య (34) అనే కిరాణం షాపు యజమాని అక్రమ మద్యం అమ్ముతున్నాడని సమాచారం మేరకు పోలీసులు లాలు ప్రసాద్ కిరాణం షాపు తనిఖీ చేయగా, అక్రమ మద్యం అమ్ముతూ పట్టుబడ్డారు. స్వాధీన పరుచుకున్న మద్యం వివరాలు ఇలా ఉన్నాయి. 1) కేకే విస్కీ(180 ఎంఎల్)- 31 బాటిల్. 2) ఓసి (180 ఎమ్మెల్)-5 బాటిల్. 3). ఓసి (90 ఎం ఎల్) -10 బాటిల్, 4). ఇంపీరియల్ బ్లూ (180 ఎం.ఎల్)- 11 బాటిల్, 5) ఇంపీరియల్ బ్లూ ( 90 ఎం.ఎల్)-8 బాటిల్, 6) కె ఎఫ్ లైట్ బీర్ (650 ఎం ఎల్), -15 బాటిల్, 7) నాకౌట్ బీర్ (650 ఎం ఎల్)-6 బాటిల్, 8) రాయల్ చాలెంజ్ బీర్ ( 650 ఎం ఎల్)-4 బాటిల్,ఇట్టి మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని అట్టి వ్యక్తి పై కేసు నమోదు చేసామని సీఐ జి మన్మథ కుమార్ తెలిపారు. ఎవరైనా సరే అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**బుగ్గారం, జూలై 22 (నినాదం) :** బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉపసర్పంచ్ జంగా లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పలువురు ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న పలువురు ప్రజలకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, రాహుల్ మమత తో పాటు గ్రామ కార్యదర్శి అక్బర్ తదితరులు పాల్గొన్నారు





## నిరుపేదల ఆరోగ్యానికి 'సీఎంఆర్ఎఫ్'

# కొండంత అండ: ఎమ్మెల్యే జారే

### దమ్మపేట, లింగాలపల్లిలో సీఎంఆర్ఆఫ్ చెక్కుల పంపిణీ..

### వైద్య ఖర్చుల ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ..





**దమ్మపేట, జూలై 22(నినాదం):** మండల పరిధిలోని నిరుపేద అనారోగ్య బాధితుల వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. దమ్మపేట మండల కేంద్రంతో పాటు లింగాలపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన, బాధితుల ఇళ్లకు వెళ్లి నేరుగా తన చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అత్యవసర సాయంతో పాటు, నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకుండా ప్రభుత్వ సంక్షేమ నిధులు త్వరితగతిన అందేలా ఎమ్మెల్యే నిరంతరం ప్రత్యేక కృషి చేస్తున్నారు.

**ప్రజల ఆరోగ్య భద్రతకే ప్రాధాన్యం..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్య భద్రతకు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో కార్పొరేట్ వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక స్తోమత లేక నిరుపేదలు వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేస్తోందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు దక్కేలా తాను ఎల్లప్పుడూ ప్రజా సేవలో అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే తన ప్రధాన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

### : ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

### ఎస్ఐఆర్ ప్రత్యేక సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపు

**చింతపల్లి, జూలై 22 (నినాదం):** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు వెన్నెముక వంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో చిత్తశుద్ధితో పని చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ప్రస్తుతం ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్ -- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ద్వారా అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లను తొలగించడం, ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించడం లక్ష్యమని ఆయన వివరించారు.



బుధవారం మండల కేంద్రంతో పాటు గోడకొండ్ల, కుర్మపల్లి, సాయిరెడ్డిగూడెం, ప్రశాంతపురం తండా, గడియ గౌరారం, బాలాజీ తండా, బోత్య తండా తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించి ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో కనీసం 90 శాతం ఓటరు నమోదు జరిగేలా బీఎల్ఓలు, బీఎల్ఏలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలని సూచించారు. ఈ నెల 29వ తేదీలోపు అన్ని గ్రామాల్లో లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని ప్రశాంతపురి తండా, బోత్య తండా, జరుపల తండా, నర్సింహాపురం, ఉప్పరపల్లి, తిరుమలాపురం గ్రామాల్లో ఇప్పటికే 100 శాతం ఓటరు నమోదు పూర్తి కావడం అభినందనీయమని పేర్కొంటూ, అక్కడి బీఎల్ఓలు, బీఎల్ఏలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన గ్రామాలు కూడా ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం తన నియోజకవర్గంలో స్వయంగా ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని, అదే తరహాలో ప్రతి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఓటు విలువ తెలిసిన ప్రతి పౌరుడు అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు సహకరించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్, తహసీల్దార్ పండాల విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఉపసర్పంచ్ ఎండి. రెహానా బేగం, సిద్ధిక్ బాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ జెడ్పీటీసీ జంగిటి నరసింహ యాదవ్, ప్రముఖ అడ్వకేట్ కొర్ర రామ్ సింగ్ నాయక్,బీఎల్ఓలు సుంకోజు పద్మావతి, పాల్వాయి మేఘమాల, గోవిందు అంజలి, బీఎల్ఏలు ఎండి. రియాజ్ పాషా, ఎర్ర కిరణ్, గోవిందు రవికుమార్, జీపీఓ నాగయ్య, గ్రామ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గురువారం । తెలంగాణ
23 జులై 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## రాంపల్లి గ్రామములో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ( SIR ) కార్యక్రమము



కీసర, జూలై 22, (నినాదం):ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలసాని భూమయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాగారం మరియు రాంపల్లి గ్రామములో హ×= ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా వివిధ వార్డు కార్యాలయాలకు వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించి ప్రజలకు ఓటర్ సవరణపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది,. ఈ యొక్క కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, డైరెక్టర్ ఈగ శ్వేత, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు అశోక్, బండారి మల్లేష్, సురేష్, కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గండి శ్రీశైలం గౌడ్, పంబల్ల బలరాం, కాంటెకర్ నరేందర్, గండిపల్లి అశోక్, గండి శ్రీధర్ గౌడ్, పొట్ట పరమేశ్, దొడ్డి బాల నరసింహ, రేగు అశోక్, మీసాల శ్రీశైలం, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అధ్వానంగా మారిన ముత్యాలంపాడు ప్రాథమిక పాఠశాల మౌలిక వసతులు

### చిన్నపిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు



ములకలపల్లి ,జూలై 22 (నినాదం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పరిధిలోని ముత్యాలంపాడు ప్రాథమిక పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లు (బాత్రూమ్‌లు) వంటగది భవనాలు అర్ధాంతరంగా అసంపూర్తిగా నిలిచిపోవడంతో పాటు, తాగునీటి వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తికాక విద్యార్థులకు పరిశుభ్రమైన నీరు అందడం లేదు. అంతేకాకుండా, తరగతి గదుల సీలింగ్ పెచ్చులు ఊడుతూ ప్రమాదకరంగా మారడం, ప్రాంగణమంతా చెత్తాచెదారంతో నిండి పరిశుభ్రత లోపించడంతో పిల్లల ఆరోగ్యం మరియు చదువు తీవ్రంగా దెబ్బతినే పరిస్థితులు నెలకొన్నాయి. చిన్న పిల్లల విద్యాభ్యాసానికి, ప్రశాంతమైన భవిష్యత్తుకు ఆటంకం కలిగిస్తున్న ఈ సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, అసంపూర్తి పనులను పూర్తి చేయించి, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు..

## నీట్ పేపర్ లీక్ నిరసనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరి

కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి.

చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా.

కాంగ్రెస్ అగ్రనేతలు అరెస్ట్ ప్రజాస్వామ్య హక్కుల పై దాడి.

రాహుల్ గాంధీ గారు, ప్రియాంక గాంధీ గారి అరెస్టులు, అప్రజ్యస్వామికంలి



చేవెళ్ళ, జులై 22( నినాదం):నీట్ పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత, ప్రతిపక్ష పార్టీలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా అన్నారు.. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆయన విలేఖనంలో మాట్లాడుతూ,పరీక్షల పారదర్శకత, విద్యార్థుల భవిష్యత్తు వ్యవహారంపై న్యాయమైన డిమాండ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గారితో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.నీట్ పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిందని,ఈ వ్యవహారానికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులనుఅణచివేయడం,ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా ప్రజల స్వరాన్ని అణగదొక్కలేరని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేసే పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా స్పష్టం చేశారు..

## గ్రామ ప్రజల ఆరోగ్య శ్రేయస్సు మా బాధ్యత

### సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండు రామంజిగౌడ్



హుజుర్నగర్, జులై 22 (నినాదం): గ్రామ ప్రజల ఆరోగ్య శ్రేయస్సు మా బాధ్యతని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండు రామంజి గౌడ్ అన్నారు. సోషల్ ఆడిట్ ఉపాధి హామీ పనిలో భాగంగా రాయని గూడెంలో జరిగిన గ్రామసభకు ఆయన అధ్యక్షత వహించారు.

గ్రామసభలో సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి వీలైనంత త్వరలో చేయడం జరుగుతుందని సీజనల్ వ్యాధులు వచ్చే తరుణంలో గ్రామములో బ్లీచింగ్ శానిటేషన్ బ్యాక్టీరియా ఫామ్ కాకుండా ఉండాలని ఆలోచనతో డ్రైనేజీలు నర్సరీ పనులు మ్యాజిక్ డ్రైన్స్ కమ్యూనిటీ సోఫిట్స్ రైన్ వాటర్ హార్వెస్టర్ డ్రైనేజీ సోఫిట్స్ ఇవన్నీ కూడా ఇంకుడు గుంతలు కీ సంబంధించిన పనిగా గ్రౌండ్ వాటర్ పెరగాలని ఆలోచనలో ప్రజా ప్రభుత్వం ఈ విధమైన ఆలోచన చేసి పల్లెలకు విస్తరింప చేశారని తెలిపారు.ం

కార్యక్రమంలో ఎంపీడీవో సరోజా ఏపీఓ సురేష్ డిఆర్పి ఉమా టి ఏ సురేష్ కార్యదర్శి సునిత ఉపసర్పంచ్ నాగరాజ్ వార్డ్ మెంబర్లు తిమోతి రాజు కాంపాటి రాజు పిడమర్తి ఈశ్వరి ఫీల్డ్ అసిస్టెంట్ సునీత అంగన్వాడీ టీచర్స్ నాగమణి చంద్రకళ ఆశా వర్కర్ నాగమణి గుండు శంబయ్య గుండు వెంకయ్య బద్రమ్మ గుండు అశోక్ గుండు ప్రవీణ్ మేకపోతుల వీరాంజి తది తరులు పాల్గొన్నారు.

## వెంకన్నకుంటను కలుషితం చేస్తే సహించం అల్ కాలనీస్ ఫెడరేషన్

### చెరువులోకి నేరుగా డ్రైనేజీ నీటి మళ్లింపుపై తీవ్ర దిగ్భ్రాంతి

### రూ. కోటి నిధులతో చేసిన పనులన్నీ వృథా:

### తక్షణమే ఫెన్సింగ్ వేసి డ్రైనేజీ లైన్‌ను మూసివేయాలని డిమాండ్



రాజేంద్రనగర్, జూలై 22 (నినాదం):బండ్లగూడ ఎగువ ప్రాంత కాలనీల నుంచి వస్తున్న మురుగునీటిని నేరుగా వెంకన్నకుంట చెరువులోకి వదలడంపై అల్ కాలనీస్ ఫెడరేషన్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం ఏ ఎఫ్ సి బృందం ప్రతినిధులు అధ్యక్షులు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, కార్యవర్గ సభ్యులు వంశీ, మాధవ్ రెడ్డి, రాధాకృష్ణలతో కలిసి వెంకన్నకుంట చెరువును క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా చెరువులోకి నేరుగా మురుగునీరు చేరుతుండటాన్ని గమనించిన నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల గతంలో తాము పడిన శ్రమంతా వృథా అయిపోతోందని మండిపడ్డారు.

**రూ. 1 కోటి నిధులు నీటిపాలు!**

2023లో అప్పటి బిజేఎంసీ నాయకులు, మేయర్, డిప్యూటీ మేయర్‌లతో పాటు ఎమ్మెల్యే సహకారంతో ఏ సి ఎఫ్ చేసిన నిరంతర పోరాటానికి స్పందించి కమిషనర్ దాదాపు రూ. 1 కోటి నిధులు మంజూరు చేశారని ప్రతినిధులు గుర్తుచేశారు. ఈ నిధులతో మెడ్ లైఫ్ హాస్పిటల్ సమీపంలోని మెయిన్ రోడ్డు నుంచి వెస్ట్ ఎండ్ కాలనీ వరకు ప్రత్యేక డ్రైనేజీ లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు.

అయితే, ప్రస్తుతం ఆ మెయిన్ డ్రైనేజీ లైన్‌ను తెరిచి మురుగునీటిని నేరుగా చెరువులోకి వదలడం వల్ల గత మూడేళ్లుగా తాము చేసిన కృషి, వెచ్చించిన ప్రజాధనం అంతా నీటిపాలైందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

**డ్రైనేజీ లైన్ మూసివేత:**

వెంకన్నకుంటలోకి మురుగునీరు వదులుతున్న మెయిన్ డ్రైనేజీ లైన్‌ను అధికారులు వెంటనే మూసివేయాలి.

చెరువులోకి చెత్తాచెదారం పడకుండా చుట్టూ భద్రత కోసం వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును రక్షించాలి."అధికారులు తక్షణమే స్పందించకపోతే వెంకన్న కుంట పూర్తిగా మురుగు నీటితో నిండిపోయి, ఆ నీరు చుట్టుపక్కల కాలనీల్లోకి ప్రవహిస్తుంది. దీనివల్ల బండ్లగూడ జాగీర్, కిస్మత్‌పూర్, హైదర్‌షాకోట్ వార్డుల్లోని వేలాది మంది ప్రజలు తీవ్ర దుర్వాసనతో పాటు భయంకరమైన రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వారన్నారు."







## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన టీజేఏ జిల్లా నాయకులు

సంగారెడ్డి బ్యూరో, జులై 22 ( నినాదం ): తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీజేఏ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, వైస్ ప్రెసిడెంట్ ఎం అశోక్ బాబు, ప్రధాన కార్యదర్శి ముజాహిద్, ఎక్స్యూటివ్ కమిటీ సభ్యులు చంద్రారెడ్డి , రాజు, రమేష్ పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మసీదు నిర్మాణం తగదు: కలెక్టర్‌కు ప్రకాష్ నగర్ కాలనీవాసుల ఫిర్యాదు



రాజేంద్రనగర్, జూలై 22 (నినాదం):శంషాబాద్ పట్టణంలోని ప్రకాష్ నగర్ కాలనీలో ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా మసీదు నిర్మించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీకి చెందిన ప్రతినిధులు నర్ర పాండు, నర్రగిరి మాట్లాడుతూ... ప్రకాష్ నగర్ కాలనీలో మెజారిటీగా హిందూ కుటుంబాలు నివాసముంటున్నారని తెలిపారు. ఇలాంటి నివాస ప్రాంతంలో అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం వల్ల భవిష్యత్తులో రెండు వర్గాల మధ్య శాంతిభద్రతల సమస్యలు, మతపరమైన ఘర్షణలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు తక్షణమే ఈ నిర్మాణాన్ని నిలిపివేయాలని అధికారులను డిమాండ్ చేశారు.గతంలో కూడా ఈ అక్రమ నిర్మాణంపై పలుమార్లు స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే ఈరోజు నేరుగా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి సమస్యను విన్నవించినట్లు వివరించారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నర్ర శ్రీనివాసులు, నర్ర రామారావు, మక్కల చంద్రశేఖర్, మక్కల ప్రేమ్ కుమార్, మక్కల రాజు, మక్కల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య సేవలు పటిష్టం చేయాలి

### సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్





చేవెళ్ళ ,జులై 22( నినాదం): ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన సేవలందించాలని చేవెళ్ళ డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల ప్రభుత్వ హాస్పిటల్లో సందర్శించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్య సేవలు పటిష్టం చేయాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు చేవెళ్ల ప్రభుత్వ హాస్పిటల్ ఇన్చార్జి సూపరింటెంట్ లక్ష్మీకాంతరెడ్డి, ఫార్మసిస్టు అందుబాటులో లేరు. ఫార్మసిస్టు అందుబాటులో ఉండకుండా ట్రైనింగ్ విద్యార్థులతో రోగులకు మందుల పంపిణీ జరుగుతుందని ఇది సరైంది కాదని అన్నారు హాస్పటల్ సూపరిండెంట్ ఇతర వైద్య సిబ్బంది సమయానుకులంగా విధులకు హాజరు కావాలని రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంత పేదలు వైద్యం కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు కాబట్టి వారికి సరైన వైద్యం అందించాలని అన్నారు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి పటిష్టం కోసం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్

### ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి నాయక్



డోర్నకల్/మరిపెడ, జులై 22(నినాదం):మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ )వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో 14-15 సంవత్సరాల వయస్సు గలబాలికలకు హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం బుధవారం విజయవంతంగానిర్వహించారు. ఈ ప్రత్యేక వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 20 మందిబాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ.. బాలికల్లోవచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఈ హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతోదోహదపడుతుందని తెలిపారు. చిన్న వయసులోనే ఈ వ్యాక్సిన్ అందించడం ద్వారాభవిష్యత్తులో ప్రాణాంతక క్యాన్సర్ల బారిన పడకుండా బాలికలనురక్షించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మి కుమారి, ఏఎన్ఎం నాగమణి, ఆశాఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి, సునీత, కవిత, వినోద మరియు ఇతర ఆరోగ్యసిబ్బంది పాల్గొని వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.

## కీసర డివిజన్ చేర్యాల గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం



కీసర, జూలై 22, (నినాదం):కీసర డివిజన్ పరిధిలోని చేర్యాల గ్రామంలో బూత్ నెంబర్లు 284, 285, 286, 287లలో 90% పైగా ఓటర్ల ప్రక్రియ పూర్తయింది. నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావాలని, అలాగే వివరాలలో ఏవైనా మార్పులు లేదా సవరణలు ఉంటే వాటిని వెంటనే నమోదు చేయించుకోవాలని ప్రజలను కోరుతూ ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు మంచి స్పందన తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బి ఎల్ ఎ రాముకి కీసర డివిజన్ అధ్యక్షుడు రామిడి స్వప్న విజయ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## మట్టపల్లి పర్యాటక ప్రాంత స్థలాలను పరిశీలించిన

### ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి



హుజుర్నగర్, (మఠంపల్లి) జూలై 22 (నినాదం) : శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రమునకు పర్యాటక ప్రాంతముగా 13కోట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరూ చేస్తూ తెలంగాణ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేయుట జరిగినది. ఇట్టి విషయమై ఉపేందర్ రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పర్యాటక శాఖా వారు మట్టపల్లి మహాక్షేత్రమునకు బుధవారం విచ్చేసి పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా వివిధ నిర్మాణములు చేయుటకు స్థల పరిశీలన చేసినారు. ఇందు నిమిత్తం దేవస్థాన అనువంశక ధర్మకర్తలు, మట్టపల్లి గ్రామ సర్పంచ్ సూచనలు సలహాలు తీసుకున్నారు. తదుపరి శ్రీ స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దేవస్థాన అర్చకలు వేదమంత్రములతో ఆశీర్వచనముచేసిన తదుపరి దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్ వారలు శేషవస్త్రముతో సత్కరించినారు. ఇట్టి కార్యక్రమములో హుజూర్నగర్ ఆర్.డి.ఓ వి.శ్రీనివాసులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి టి.వి.చలపతి, మట్టపల్లి గ్రామ సర్పంచ్ రామిశెట్టి విజయశాంతి అప్పారావు, మట్టపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.



## ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ముప్పిడి లింగస్వామి గౌడ్



ఎల్బీనగర్, జూలై 22, (నినాదం): ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి లింగ స్వామిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మరియు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఆయన నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ముప్పిడి లింగ స్వామి గౌడ్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ నగర్ డివిజన్‌కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సేవ చేసే అవకాశం కల్పించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్టీఆర్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## నేడు శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం

కాటారం, జూలై 22 (నినాదం):కాటారం మండల పరిధిలోని గారేపల్లి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి వారిపవిత్ర రథయాత్ర మహోత్సవం గురువారం (నేడు) వైభవంగా నిర్వహించనున్నారు.గారేపల్లి అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు రథయాత్రప్రారంభమై గ్రామ ప్రధాన వీధుల గుండా కొనసాగనుంది.

ఈ దివ్య రథయాత్రలోకుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు పొందాలనిహరే కృష్ణ భక్త బృందం భక్తులందరికీ పిలుపునిచ్చింది.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం

రావుగారి వెంకట్ రెడ్డి



వికారాబాద్, జూలై 22(నినాదం ): విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వెంటనే మార్చాలని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుగారి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని తీవ్రంగా మండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమైందని అన్నారు. దానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారని ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షం ఎప్పుడు కూడా ప్రశ్నించే గొంతులా ఉంటుందన్నారు. ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తేల్చి చెప్పారు. విద్యార్థులే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

## గుండారెడ్డిపల్లి విద్యార్థులకు బస్సు సౌకర్యం



కోహెడ, జూలై 22 (నినాదం) :గుండారెడ్డిపల్లి నుంచి కోహెడ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల రాకపోకల కోసం నూతనంగా బస్సు సౌకర్యం కల్పించారు. దీంతో గుండారెడ్డిపల్లి, తంగళ్లపల్లి గ్రామాలకు చెందిన సుమారు 32 మంది విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందించేలా బస్సు సౌకర్యం కల్పించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కోతి యాదగిరి, అధ్యాపకుడు వడ్డపల్లి రాజమౌళి, అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, రెండు గ్రామాల ప్రజాప్రతినిధులు మంత్రి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## పుట్టినరోజు అంగన్‌వాడి చిన్నారులకు విద్యాసామగ్రి, ఆటవస్తువులు అందించిన అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి.

కేంద్రానికి నిత్యావసర వస్తువులు..

గర్భిణీలు, బాలింతలకు పండ్ల పంపిణీ



చేవెళ్ల జులై 22( నినాదం):పుట్టినరోజును ఆడంబరాలకు దూరంగా ఉంచి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధి ఇబ్రహీంపల్లి వార్డులోని అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం చేవెళ్ల మండల బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ జహేద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిన్నారులకు విద్యాసామగ్రి, స్కూల్ బ్యాగులు, పలకలు, ఆటవస్తువులు అందజేశారు. అలాగే అంగన్‌వాడి కేంద్రానికి అవసరమైన నిత్యావసర వస్తువులు అందించి, గర్భిణీలు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి పుట్టినరోజును సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం నిజమైన ఆనందాన్ని ఇస్తుందన్నారు. చిన్ననాటి నుంచి అలవర్చుకున్న సేవాభావంతో అనాథలు, వృద్ధులు, నిరుపేద కుటుంబాలు, విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. ఆయన సేవాస్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు భాగ్యమ్మ, భవాని, శ్రీనాథ్ రెడ్డి, మౌనిక, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, వీహ, మహమ్మద్ యాసిన్, హనుమంతు, మహిపాల్ రెడ్డి, అంగన్‌వాడి టీచర్ యు. రాజమణి, ఏఎల్ఎంఎస్సీ గ్రామ సంఘం అధ్యక్షురాలు ఎన్ను మహేశ్వరి, కోశాధికారి శిరీష, సభ్యులు ఎర్రవల్లి ప్రేమలత, పుష్ప, మౌనిక, నవ్య, రేణుక, నికిత, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## రాచన్నగూడెం గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే కు సర్పంచ్ విజయ వినతిపత్రం

ములకలపల్లి, జూలై 22 (నినాదం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం రాచన్నగూడెం సర్పంచ్(గ్రామంలోని అర్హులైన పేదల సంక్షేమం, భూ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకోసం రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ బుధవారం గండుగులపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణకి కలిసి వినతిపత్రం అందజేసినారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..

పంచాయతీ పరిధిలోని అర్హులైన సుమారు 70 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని.గతంలో నిర్వహించిన భూమి సర్వేలో తలెత్తిన భూమి సమస్యలను తక్షణం సర్వే నిర్వహించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు,పంచాయతీ పరిధిలో హెల్త్ సబ్ సెంటర్ మంజురు చేసి సబ్బందిని కేటాయించాలని కోరారు,కొత్త జిన్నెలగూడెం రాచన్నగూడెం మధ్యగల బ్రిడ్జి కుంగిపోయినందున కొత్త బ్రిడ్జి మంజూరు చేయలని,ఆదివాసీ పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు విద్యుత్ మరియు సాగునీరు అందించాలని,పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు ఆపాలని కోరారు,కొత్త జిన్నెలగూడెం నుండి రాచన్నపేట వరకు బిటి రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలని అదేవిదంగా పాత జిన్నెలగూడెం నుండి పాత మోటుగూడెం రోడ్డును కూడా పూర్తి చేయాలని, పంచాయతీ అభివృద్ధికి అధిక నిదులు కేటాయించాలని వినతిపత్రంలో పెర్కొన్నామని తెలిపారు.



# నీట్ పేపర్ లీకేజీ పై ధర్నా చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

- సోనం వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేయాలి
- సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్




కుత్బుల్లాపూర్, జూలై 22 (నినాదం): నీట్ పేపర్ లీకేజీ నిరసిస్తూ ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న విద్యార్థులపై పెట్టిన కేసులను ఇచ్చివే యాలని, సోనం వాంగ్ చుక్‌ను విడుదల చేయాలని కోరుతూ సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పాశవికంగా లాఠీ చార్జ్ చేసి అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేసి, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకతను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమస్యలపై ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులను అరెస్టు చేయడం,లాఠీలతో రక్తం వచ్చే విధంగా కొట్టడం, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. అరెస్టు చేసిన విద్యార్థులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని వేధించడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయా లని, గత కొద్దిరోజులుగా ఆమరణ దీక్ష చేస్తున్న సోనం వాంగ్‌చుక్‌ను అరెస్టు చేయడం దుర్మార్గమని, వెంటనే బేషర తుగా విడుదల చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య హక్కులను అణచి వేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.

విద్యార్థుల భవిష్యత్తును రక్షించడం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. బాధ్యతలను విస్మరించి ప్రజా ఉద్యమాలను అణచివేయడం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి పాలన చేయాలనుకుంటే ప్రభుత్వ అనాలోచిత చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వమనుగడ ప్రశ్నార్థక మవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, ఈ దేవదానం, కే శీను, మల్లారెడ్డి,, ఆంజనేయులు, దుర్గా నాయక్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో “ప్రజాస్వామ్యం అపహాస్యం”

ప్రశ్నిస్తే అరెస్టా?.. కేంద్రానిది రాచరిక పోకడ...

మోదీ ఇలాకాలో ప్రజాస్వామ్యం ఖూనీ..

కాంగ్రెస్ నేత కర్లపూడి బాలు ధ్వజం!



దమ్మపేట, జూలై 22(నినాదం): కేంద్రంలోని నరేంద్ర మోడి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని, భావప్రకటన స్వేచ్ఛను పూర్తిగా అపహాస్యం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కర్లపూడి బాలు (మొద్దులగూడెం) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని నివాసం వద్ద దేశవ్యాప్త విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఇది ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డుపై ఖూనీ చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన పరీక్షల నిర్వహణ లోపాలు, పేపర్ లీకేజీల ఉదంతాలపై పారదర్శకమైన విచార ణ జరపాలని, దానికి కేంద్ర ప్రభు త్వమే సమాధానం చెప్పాలని డిమాం డ్ చేశారు. విద్యార్థుల పక్షాన నిలబడి, ప్రజా సమస్యలపై గొంతుకై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష అగ్రనేతలపై ఇలాంటి పోలీసు చర్యలకు దిగడం చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నడుస్తోందా లేక రాచరిక వ్యవస్థ నడుస్తోందా అనే అనుమానం కలుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, పోలీసు లాఠీలతో భయభ్రాంతులకు గురిచేసినా భయపడే ప్రసక్తే లేదని, విద్యార్థులు, ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

## 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలిలి

ఎన్ ఎస్ యు ఐ మండల కమిటీ సభ్యులు శాంసన్, సమీరుద్దీన్, ఇర్ఫాన్



చేవెళ్ళద, జులై 22( నినాదం):దేశవ్యాప్తంగా విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలు, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎన్ ఎస్ యు ఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఏ ఐ ఎఫ్ డి ఎస్, ఏ ఎస్ బి, ఏఐపీఎస్యు తదితర వామపక్ష విద్యార్థి సంఘాలతో కలిసి, జులై 24న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల మండల కామెట్టి సభ్యులు ఎండీ సమీరుద్దీన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా, తెలంగాణలోని విద్యార్థులు ఈ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల గొంతును అణచివేయాలనే ప్రయత్నాలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆయన ఈ క్రింది డిమాండ్లను చేశారు:

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.
- ఎన్‌టిఏను వెంటనే రద్దు చేయాలి.
- ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పరిరక్షించాలి.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యులు ష?హాద్, అల్తాఫ్, అర్షద్, ఇమ్రాన్, కిరణ్, మనోజ్, ప్రవీణ్ తదితరాలు పాల్గొన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి




చేవెళ్ళ జులై 22( నినాదం):చేవెళ్ల మండలం కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ, పి డి ఎస్ యు ఐ ఎఫ్ డి ఎస్, ల ఆధ్వర్యంలో బంద్ ను వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జూలై 24న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఆ ఘటనలపై నిష్పాక్షికంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు.దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో వరుసగా జరుగుతున్న అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన ఎన్‌టీఏ ఎన్ టి ఏ ను రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమైన వీబీఎస్ఏ (వి బి ఎస్ ఏ )బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూలై 24న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామ్యవాదులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి మణి గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, గోపి, శ్రీనివాస్, వేణు,ప్రశాంత్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.51 వేల విరాళం అందించిన అత్తెల్లి జగన్నాథ్ రెడ్డిలి

శ్రీ భువనేశ్వరి సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



చేవెళ్ల జులై 22( నినాదం):దేవాలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని చేవెళ్లకు చెందిన సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి అన్నారు. తన జన్మదినం సందర్భంగా బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధి మల్కాపూర్ వార్డులో శ్రీ భువనేశ్వరి సమేత మల్లికార్జునస్వామి దేవాలయాన్ని సందర్శించిన ఆయన ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.51 వేల విరాళాన్ని ఆలయ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కిట్టు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనం అందించారు. అనంతరం జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధిలో తాను భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నానని, దాతల సహకారంతో దేవాలయాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ పెద్దలు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డిని అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు భాగ్యమ్మ, భవాని, శ్రీనాథ్ రెడ్డి, మౌనిక, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, వీహ, గ్రామస్తులు మహమ్మద్ మోసిన్, దేవుని రాము లు, లింగం, నాగభూషణం, పురుషో త్తం, శర్వలింగం, రవికుమార్ (ఆర్.కె), చామంతి శివరాజ్, సామ మాణి క్య రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మహమ్మద్ యాసిన్, జాహేద్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రిధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ (యూఎస్‌పీసీ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో నిరాహార దీక్ష చేపట్టిన సోనం వాంగ్‌చుక్ దీక్షను భగ్నంచేయడాన్ని, 'చలో పార్లమెంట్' కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులుతెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. నీట్ పరీక్షను సమర్థవంతంగానిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పేపర్ లీకేజీకారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని,కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ పరిణామాలకు బాధ్యత వహిస్తూకేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంస్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగ్‌చుక్ దీక్షను భగ్నంచేయడం, 'చలో పార్లమెంట్' కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులపైలాఠీచార్జి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో యూఎస్‌పీసీభాగస్వామ్య సంఘాల నాయకులు ఎ. తిరుపతి, ఎన్. తిరుపతి, బి. సేవానాయక్,కుమారస్వామి, ప్రవీణ్, సుదర్శనం, రామయ్య, ప్రభాకర్, భద్రయ్య, మెహరాజ్, మోహన్, నరేష్, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఇది పత్రికా వార్తాశైలిలో, పునరుక్తులు తొలగించి, ప్రధాన అంశాలను ముందుకు తెచ్చేలా రూపొందించాను.

## దాశరథి స్ఫూర్తి తెలంగాణ సమాజానికి చిరస్మరణీయం: పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, జూలై 22(నినాదం): మహాకవి, రచయిత దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవితతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మను, ప్రజల ఆకాంక్షలను తన సాహిత్యం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు దాశరథి కృష్ణమాచార్య అని అన్నారు. “నా తెలంగాణ కోటి రతనాల వీణ” అంటూ తెలంగాణ భూమి గొప్పతనాన్ని చాటిన ఆయన రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని, ప్రజల పట్ల బాధ్యతను దాశరథి సాహిత్యం నేర్పుతుందని చెప్పారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



నూతనకల్,జూలై 22 (నినాదం):ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బుధవారం గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో మండల కేంద్రం అంగన్వాడి సెంటర్లో మొక్కలు నాటారు.మొక్కలు పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రశాంత జీవనం ఉంటుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ మేనేజర్ చిరంజీవి,అంజయ్య, సైదులు,సురేష్, అంగన్వాడీ టీచర్లు రహిమ,రఫియా,సరిత,పిల్లలు పాల్గొన్నారు.

ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో

## వాహనాల బహిరంగ వేలం



ఆమనగల్లు,జూలై 22(నినాదం):ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 24న బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్ చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం, ఆసక్తి గల వారు ఉదయం 10:30 గంటలకు కార్యాలయ ఆవరణకు చేరుకోవాలి. వేలంలో పాల్గొనే వారు రూ. 5,000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనల మేరకు వేలం ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా

## చర్యలు తీసుకోవాలి

ముత్తినేని వీరయ్య



పాలకవీడు, జూలై 22 (నినాదం): ఓటరు జాబితాలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వికలాంగుల కమిషన్ మాజీ చైర్మన్, ఎస్ఐఆర్ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తినేని వీరయ్య అన్నారు. పాలకవీడు మండలంలోని పలు గ్రామాల్లో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించి బీఎల్ఓలకు సూచనలు చేశారు. ఆగస్టు 3లోగా ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై దాడి అప్రజాస్వామికంలి



నూతనకల్,జులై 22 (నినాదం):ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం అప్రజాస్వామికమని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుగా మోడీ ప్రభుత్వంపై బుధవారం మండల కేంద్రంలో సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారి పై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తపరిచారు.

ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి మాట్లాడుతూ..నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం పై న్యాయం కోరుతూ దిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు,యువతపై మోడీ ప్రభుత్వం పోలీసులతో అమానుషంగా దాడి చేస్తూ లాటి చార్జి చేయడం అత్యంత హేయమైన చర్య అని ప్రజాస్వామ్య హక్కుల పై దాడిగా పేర్కొంటూ తక్షణమే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో వీరన్న, అంజయ్య,సంజీవరెడ్డి,చంద్రరెడ్డి,రామకిషన్,గణేష్ యాదవ్,లింగయ్య,సైదులు,బద్రి,మురళి, క్రాంతి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురువారం। తెలంగాణ
23 జులై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## గోదాం నిర్మాణంతో ధాన్యం నిలువ సులభం

సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి పాపయ్య



హుజూర్ నగర్ (మఠంపల్లి) జూలై 22 నినాదం): గోదాం నిర్మాణం జరిగితే ధాన్యాన్ని నిలవ చేయడం చాలా సులభతరం అవుతుందని మఠంపల్లి సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి పాపయ్య తెలిపారు. మఠంపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి చెందిన స్థలంలో విబి జి రామ్ జి ఉపాధి హామీ పథకం కింద రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆహార ధాన్యాల నిల్వ గోదాం నిర్మాణానికి బుధవారం స్థానిక సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి పాపయ్య భూమి పూజ చేసారు .అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచేందుకు 200 యంటి సామర్థ్యంతో గోదాం నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. గోదాం నిర్మాణంతో ధాన్యం నిల్వ చేయడానికి అనుకూలంగా మారడంతో పాటు రైతులకు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా, నాణ్యత ప్రమాణాలతో గోదాం పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యం. వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కొత్తపల్లి శౌరి, వార్డ్ సభ్యులు జోసు, అరుణ, చిలకమ్మా, నాగరాజు, నాయకులు బుచ్చయ్య, వెంకటేశ్వర్లు, ప్రకాష్, వీర బాబు, రాములు, బిల్ కలెక్టర్ ధర్మయ్య, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్,అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి

సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మల దగ్ధం




హుజుర్నగర్, జులై 22 (నినాదం ): సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమితి పిలుపుమేరకు భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని మోడీ ట్రంప్ లా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మూర్చ నాయకులు మాట్లాడుతూ ఈ వాణిజ్య ఒప్పందవలన భారతదేశ రైతాంగం రోడ్డును పడవలసి వస్తుందని వారన్నారు. ట్రంప్ ఇప్పటికే అనేక రకాల సుంకాలు తన ఇష్టానుసారం పెంచుతూ మనపై భారం అవుతున్నాడు. వాణిజ్య ఒప్పందవలన మన రైతులు పండించే గోధుమ నూనె గింజలు యాపిల్స్ అనేక రకాల పంటలు భవిష్యత్తులో పండించే పరిస్థితి ఉండదు . మన రైతాంగ మొత్తం రోడ్డున పడవలసి వస్తుంది ఈ ఒప్పందాన్ని యావత్తు ప్రజానీకం వ్యతిరేకించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు కంబాల శ్రీనివాస్, పల్లె వెంకటరెడ్డి, కొప్పోజు సూర్యనారాయణ, ఎల్లావుల రాములు, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, జక్కుల రమేష్, పాశం వీరబాబు, ఎల్లావుల రమేష్. చిన్న వీరమల్లు మామిడి వెంకయ్య, పాశం వెంకట్ నారాయణ దొంతగాని సత్యనారాయణ, ఎల్లావుల ఉమా, జడ వెంకన్న, వట్టపు సైదులు, రేపాకుల వీరస్వామి, వట్టికూటి విజయ్. జక్కుల రమణ. తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి బోల్తా పడిన కారు



ఆమనగల్లు, జూలై 22(నినాదం): కడ్తాల్ మండలం కర్కలపహాడ్ శివారులో బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై వెళ్తున్న కారు, మరొక వాహనాన్ని ఓవర్ టేక్ చేసే ప్రయత్నంలో అదుపుతప్పి పక్కనే ఉన్న రాయిని ఢీకొని బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన విద్యార్థి చదువుకు ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయం




ఆమనగల్లు, జూలై 22(నినాదం ): తలకొండపల్లి మండలం హర్యానాయక్ తండాకు చెందిన కేతావత్ చరణ్ నాయక్, తల్లిదండ్రులు లేకపోయినా పట్టుదలతో జెఈఈ ర్యాంక్ సాధించాడు. ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చరణ్ నాయక్‌ను ఆదుకునేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముందుకు వచ్చారు. ఆయన 15,000 రూపాయల ఆర్థిక సాయాన్ని సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, సర్పంచ్ కొర్ర శిరీష, కృష్ణ నాయక్ ద్వారా విద్యార్థికి అందజేశారు.

# బిస్లరీ కార్మికుల పోరాటానికి సిఐటియు సంఘీభావం

బిస్లరీ యాజమాన్యం చట్టవిరుద్ధంగా తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

పరిశ్రమల్లో ఉత్పత్తులు జరగాలంటే కార్మికుల శ్రమశక్తి తోనే సాధ్యం

బిస్లరీ యాజమాన్యం మొండివైఖరి వీడాలి లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తాం.

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు హెచ్చరిక

గత 42 రోజులుగా సమ్మె చేస్తున్న బిస్లరీ కార్మికులకు సంఘీభావంగా

బియ్యం కిరాణం సరుకులనుచుక్క రాములు గారు అందజేశారు





పటాన్చెరు, జూలై 22 (నినాదం): పటాన్చెరువు మండలం పాశమైలారం పారిశ్రామిక ప్రాంతం లోని బిస్లరీ పరిశ్రమల్లో అక్రమంగా తొలగించిన కార్మికులను తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత 42 రోజుల నుంచి సమ్మె చేస్తున్న బిస్లరీ కార్మికులకు సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు గారు హాజరై బిస్లరీ కార్మికులకు బియ్యం కిరాణం సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమానికి బిస్లరీ యూనియన్ అధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అధ్యక్షతన వహించారు..

ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ బిస్లరీ యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికుల ను తక్షణమే వీధిలోకి తీసుకోవాలని, బిస్లరీ కార్మి కులకు సిఐటియు అండగా ఉంటుం దని, యాజ మాన్యం మొండివైఖరి మానుకొని కార్మికుల సమ స్యను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.

గత 42 రోజులుగా బిస్లరి కార్మికులు పట్టుదలగా సమ్మె లో పోరాటం చేస్తున్నారని అన్నారు.. 1926 ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారం యూనియన్ పెట్టు కుంటే నేరమా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నమని యాజ మాన్యం కు కార్మిక శాఖ, పోలీస్ అధికారులకు, జిల్లా అధికా రులకు తెలియజేసినప్పటికీ యూని యన్ గుర్తించకపోవడం కక్షపూరితంగా కార్మికు లను తొలగించడం దుర్మార్గమని అన్నారు. గత తొమ్మిది నెలలుగా యూనియన్ జనరల్ సెక్రెటరీ ఆఫీస్ బేరర్స్ ఐదు మంది కార్మికులు బయట ఉన్నారని అన్నారు. యాజమాన్యం సమస్యను పరిష్కరించకపోవడంతో కార్మికుల సమ్మెలోకి రావలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు దీనికి పూర్తి బాధ్యత బిస్లరీ యాజమాన్యం దే అని అన్నారు. బిస్లరి యాజమాన్యం కక్షపూరితంగా కార్మికులను బాధ పెట్టడం సరైనది కాదని అన్నారు యజమాని పెట్టుబడి పెట్టినంత మాత్రాన పరిశ్రమ ఉత్పత్తులు తీయలేమని కార్మికుల శ్రమశక్తి తోనే సాధ్యం అని అన్నారు. ఇప్పటికే అధికారులను కార్మిక శాఖ మంత్రి లేబర్ కమిషనర్ కలిశామని అన్నారు కార్మికులను రెచ్చగొట్టే విధానం మానుకోవాలని అన్నారు. జాయింట్ లేబర్ కమిషనర్ దగ్గర చర్చలు జరుగుతున్నాయని యాజమాన్యం ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిస్లరీ కార్మికుల అండగా సిఐటియు ఉంటుందని రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బిస్లరీ కార్మికుల సమస్య పరిష్కారం అయ్యే వరకు కార్మిక వర్గం అండగా ఉండాలని అన్నారు. గత 42 రోజులుగా పట్టుదలగా సమ్మె చేస్తున్న బిస్లరీ కార్మికులు ఇదే ఐక్యతతో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు.

వివిధ యూనియన్ల నుండి సంఘీభావం మద్దతులి శాండ్విక్ కిర్బీ పెబ్ పెన్నార్ పార్లే వాగ్వాల్స్ సుగుణ పౌల్ట్రీ యూనియన్ల నా యకులు సంఘీభావ మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయి లు జిల్లా కోశాధికారి కె రాజయ్య జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాజు కిర్బి యూనియన్ జనరల్ సెక్రెటరీ వి.ఎస్ రాజు, శాండ్విక్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ప్రదీప్, పార్లే యూనియన్ జనరల్ సెక్రెటరీ సంతోష్ గౌడ్, పెబ్ పెన్నార్ వర్కింగ్ ఫ్రెండ్ మల్లేష్ జన సెక్రెటరీ శ్రీనివాస్ వాగ్వాల్స్ జనరల్ సెక్రెటరీ ఆఫీజ్ నాయకులు తలారి శ్రీనివాస్ సుధాకర్ మల్లేష్ లకన్ విట్టల్ రాజిరెడ్డి శ్యాంబాబు శంకర్ జైపాల్ మహేశ్వర్ రెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు..





## ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర పోలీస్ బలగాల దమనకాండను ఖండించండి

కేంద్రవిద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామ చేయాలి

నీట్ లీకేజీతో మనస్తాపంచెంది మృతిచెందిన కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

కేంద్ర విద్యాశాఖ మంత్రి దిష్టి బొమ్మ దగ్ధం

హుజుర్నగర్, జులై 22 (నినాదం ): నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ, మరణించిన విద్యార్థి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలంటూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనకు దిగిన విద్యార్థులపై, యువకులపై ఢిల్లీ పోలీసులు చేసిన అమానుష దాడిని ఖండిస్తున్నామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు. బుధవారం హుజూర్నగర్ పట్టణంలోని మిర్యాలగూడ చౌరస్తాలో జంతర్ మంతర్ ఘటనకు నిరసనగా కేంద్ర విద్యాశాఖ మంత్రి దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది.



ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ నీట్ ఎగ్జామ్ పేపర్ లీకు కు బాధ్యత వహిస్తూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలనే డిమాండ్లతో కాక్రోచ్ జనతా పార్టీ పిలుపులో భాగంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది విద్యార్థి యువకులు శాంతియుతంగా నిరసనకు దిగితే, ఆ నిరసనను కూడా సహించలేని ఫాసిస్టు ప్రభుత్వం ఆందోళనకారులపై లాఠీ చార్జీలు ఉపయోగించడమే కాక, టియర్ గ్యాస్ ను కూడా వదిలి తీవ్రంగా గాయపరిచారని, అక్కడకు వచ్చిన స్త్రీ పురుష భేదం లేకుండా కాళ్లు చేతులు విరిగేలాగా, పశువులను బాదినట్లు బాదడం తీవ్ర అనాగరిక చర్యగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పోలీసుల లాఠీచార్జిని ధిక్కరిస్తూ యువతీ యువకులు చేసిన సాహసోపేత వ్యాఖ్యలను ఆయన అభినందించారు. తనపై దాడి చేస్తున్న పోలీసులను ఒక యువకుడు కొట్టండి ఇంకా కొట్టండి ఇంకా కొట్టండి అంటూ తెగువ తోటి అలాగే నిలబడటం, ఒక యువతి మీకు మాలాంటి పిల్లలు లేరా మమ్ములను కొట్టే హక్కు మీకు ఎక్కడిది? అని పోలీసులను నిలదీయడం ఈ దేశ యువత ధైర్యసహసాలు ఇంకా మిగిలే ఉన్నాయని, ప్రశ్నించే తత్వం జీవించే ఉందని ఆయన అభివర్ణించారు. కేంద్రంలోని బిజెపి ఫాసిస్ట్ మతోన్మాద ప్రభుత్వం, నాజీ హిట్లర్ కన్నా ఘోరంగా ప్రవర్తిస్తుందని ఆయన అన్నారు.

మతం పేరుతో కులం పేరుతో, అసత్యాలు అర్ధసత్యాలతో బిజెపి ప్రభుత్వం ఎక్కువకాలం పరిపాలన కొనసాగించ లేదని ఆయన హెచ్చరించారు . 90కాలం నాడు చైనాలోని తియాన్ మెన్ స్క్వేర్ దగ్గర చైనా విద్యార్థి యువత ప్రదర్శించిన గొప్ప సాహసాన్ని ఈనాడు భారత యువత ప్రదర్శించిందని ఆయన అభివర్ణించారు. భారత ప్రజానీకం ఉక్కు సంకల్పంతో ఉద్యమిస్తున్నారని, ఆ ఉద్యమంలో ఫాసిస్టు బిజెపి మతోన్మాద ప్రభుత్వం కూలిపోక తప్పదని ఆయన హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు వాస పల్లయ్య, డివిజన్ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి ఎం. చందర్ రావు, పిఓడబ్ల్యు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి, పావని, శ్యామల, మ రియమ్మ, అంబటి బిక్షం, కస్తాల కృష్ణ, విజయ్, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చన్ గోముల్ ఎస్సైపై తక్షణ విచారణ చేసి సస్పెండ్ చేయాలి

బుగ్గప్ప, ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్య

కొడంగల్, జులై 22(నినాదం): పూడూరు మండలం చన్ గోముల్ ఎస్సై భరత్ రెడ్డి పై తక్షణమే విచారణ జరిపి, సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుగ్గప్ప, వెంకటయ్య లు అన్నారు. కొడంగల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎస్సై భరత్ రెడ్డి వ్యవహార శైలిపై ప్రజల నుండి ఫిర్యాదు లు వస్తున్నప్పటికీ పోలీసు ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుందన్నారు. పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని భరత్ రెడ్డి ని విచారణ పూర్తయ్యేవరకు, విధుల నుండి తప్పించి, జిల్లా బయటకు చెందిన స్వతంత్ర అధికారి తో నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సత్యయ్య, రఘుపతి, మొగులయ్య, మోహన్, చిన్నారెడ్డి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు స్టేషన్లో 42 గంటలు

ముఖ్యమంత్రి రాకతో ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

మానవహక్కుల సంఘంలో ఫిర్యాదు చేస్తానంటున్న సురేష్



కొడంగల్, జులై 22(నినాదం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్‌లోని హకీంపేట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా ఎలాంటి వివాదాలు జరగకుండా నియోజకవర్గ పరిధిలోని పలువురు బిఆర్ ఎస్ పార్టీ నాయకులను, కమ్యూనిస్టు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఇందులో భాగంగా లగచర్ల సురేష్ ను ముందస్తుగా అదుపులోకి తీసుకు ని 42 గంటలు బషీరాబాద్ లోని పోలీసు స్టేషన్ లో ఉంచి, ముఖ్యమంత్రి కార్యక్రమం ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న అనంతరం బషీరాబాద్ పోలీసులు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జోక్యం తో ఎలాంటి పూచీకత్తు లేకుండా వదిలిపెట్టారు. తన కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తనను 42 గంటలు తనను నిర్బంధంలో ఉంచినందుకు దుద్యాల పోలీసులపై రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు చేస్తానని సురేష్ అన్నారు

## గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతం



హుజుర్నగర్, (మఠంపల్లి) జూలై 22 (నినాదం): మఠంపల్లి మండలం బక్క మంతులగూడెం సెక్టార్ పరిధిలోని కొత్త దొనకొండ తండా అంగన్వాడి కేంద్రంలో టీచర్ సంతోష్ కుమారి ఆధ్వర్యంలో గర్భిణీలకు పూలతో అలంకరించి, పండ్లు, పసుపు, కుంకుమ, గాజులు అందించి ఘనంగా శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్త దొనబండ తండా సర్పంచ్ అరుణ దేశ్ పాండు, బక్కమంతులు గూడెం సెక్టార్ సూపర్వైజర్ సోమమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ, గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలను వినియోగించుకోవాలని గర్భధారణ సమయంలో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలు, ఆరోగ్య సేవల గురించి అవగాహన కల్పించారు.

## లాఠీ-చార్జీలతో కాదు న్యాయంతో పాలించండి

కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం

డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి కవిత బాబురావు



హుజుర్నగర్, జూలై 22 (నినాదం ): న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థులు, యువత చేపట్టిన నిరసన కార్యక్రమాల సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడం, నిరసనకారులను అడ్డుకోవడం అత్యంత బాధాకరమని డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ హుజూర్‌నగర్ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు తీవ్రంగా ఖండించారు.

నీట్ పరీక్షల వ్యవహారంలో విద్యార్థులకు జరిగిన అన్యాయం, విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసం యువత చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం అణచివేతతో ఎదుర్కోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. నిరసనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని, పోలీసుల బలప్రయోగంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇటీవలి నిరసనల్లో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయని తెలిపారు.

ప్రజా ఉద్యమాలకు సంఘీభావంగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని యువత ఆవేదనను అర్థం చేసుకుని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు

ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన ప్రతి పౌరుని రాజ్యాంగ హక్కు అని, ఆ హక్కును అణచివేయకుండా ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశ యువత ఆశయాలను గౌరవిస్తూ విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరారు.

## రాహుల్ గాంధీ అరెస్టుపై అనంతగిరిలో కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం



కోదాడ, జూలై 22 (నినాదం): ఢిల్లీలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ అనంతగిరి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముసుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున ప్రశ్నించే నాయకులను అణచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతను తీవ్ర ఆందోళనకు గురిచేసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతును అణిచివేసే చర్యలను విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ పతాకం ఆమోదదినోత్సవం



కొడంగల్, జులై 22(నినాదం): భారత జాతీయ పతాకం మూడు రంగుల జెండా ఆమోదం పొందిన దినోత్సవ వేడుకలు కొడంగల్ లోని నవీన ఆదర్శ పాఠశాల లో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మూడు రంగుల జెండా ఆవశ్యకతను, రూపకర్త ను గురించి విద్యార్థుల కు వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురువారం । తెలంగాణ
23 జూలై 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పాయం గెలుపు ఏ ఒక్కరి సొత్తు కాదు..

**పెయిడ్ కథనాలతో చరిత్రను మార్చలేరు: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు**



**అశ్వాపురం,జులై 22 (నినాదం):**
పినపాక నియోజకవర్గంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సాధించిన విజయం ఏ ఒక్కరి సొత్తు కాదని, కాంగ్రెస్ పార్టీ బలమైన సంస్థాగత శక్తి, నాయకత్వం, వేలాది మంది కార్యకర్తల సమిష్టి కృషి, ప్రజల్లో పాయం వెంకటేశ్వర్లుపై ఉన్న ఆదరణ, విశ్వాసం, ఆశీర్వాదాల ఫలితమే ఆ విజయం అని అశ్వా పురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు అన్నారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడు తూ, పాయం వెంకటేశ్వర్లును గెలిపించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు, అభిమాని అహర్నిశలు శ్రమించారని తెలిపారు. అలాంటి విజయాన్ని ఒక వర్గం తమ వల్లే సాధ్యమైందని చెప్పుకుంటూ పత్రికల్లో పెయిడ్ కథనాలు ప్రచారం చేయించడం వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నమేనని విమర్శించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే వర్గానికి చెందిన నాయకులు బలపరిచిన అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కలేదనే విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. అలాగే అనంతరం జరిగిన పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆ వర్గం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినా, కాంగ్రెస్ విజయాలను అడ్డుకోలేకపోయిందని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన భారీ మెజారిటీపై వారి ప్రభావం ఏమాత్రం లేదని అన్నారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మణుగూరు మండలంలోని సమితి సింగారం పంచాయతీలో ఆ వర్గం బలపరిచిన అభ్యర్థి ఇంటింటా ప్రచారం చేసినప్పటికీ ప్రజల మద్దతు పొందలేకపోయారని పేర్కొన్నారు.ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, పెయిడ్ కథనాలతో చరిత్రను మార్చడం సాధ్యం కాదని ఓరుగంటి రమేష్ బాబు అన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సాధించిన విజయం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విశ్వసించిన ప్రజల తీర్పుతో పాటు ప్రతి కార్యకర్త కష్టానికి దక్కిన గౌరవమని ఆయన స్పష్టం చేశారు.



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**వలిగొండ, జూలై 22 (నినాదం):**
కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ప్రధాని నివాసం ముట్టడి కార్యక్రమాని నిరసిస్తూ బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు చలో గాంధీ భవన్ పిలుపుతో గాంధీభవన్ కి వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేయడానికి నిరసిస్తూ జిల్లా శాఖ పిలుపు మేరకు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రభుత్వ దిష్టిబొమ్మను మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తాము పాలిస్తున్న రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలను, ఆ పార్టీ సిద్ధాంతాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని, ఆ పార్టీకి దేశంలో పుట్టగతులు లేవని గమనించి, అనేక దేశ విచ్ఛిన్నకర శక్తుల రూపంలో విధ్వంసాలు సృష్టిస్తుంటే ఆ పార్టీ వ్యతిరేకించేది పోయి వారికి కొమ్ముగాస్తుండడం చాలా సిగ్గుచేటని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మైసొల్ల రామనర్సు, జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, బోల్ల సుదర్శన్, కనతాల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, బిజెపి మండల నాయకులు మందుల నాగరాజు, గంగాధారి దయాకర్, బుంగమట్ల మహేష్, పెద్ద కిట్టు, మైసొల్ల చిన్న మచ్చగిరి, కీర్తి వెంకటేశం, దయ్యాల వెంకటేశం, పల్లెర్ల నరసింహ, కొత్త రామచంద్రం, జనార్దన్ రెడ్డి, పాండు, జంగయ్య, లింగస్వామి, సైదుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గీతా పారాయణమే ఆధ్యాత్మిక వికాసానికి మార్గం

**వారాహి నవరాత్రుల్లో భక్తులకు గీతార్చన పుస్తకాల పంపిణీ**

**పెబ్బేరు, జూలై 22 (నినాదం) :**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న వారాహి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహిళలు, భక్తులకు “లక్ష యువగళ గీతార్చన” పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో కుటుంబం కీలక పాత్ర పోషిస్తుందని, పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు అందించే సంస్కారాలపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు సమయాన్ని వృథా చేసే టెలివిజన్ ధారావాహికలకు దూరంగా ఉండి భగవద్గీతతో పాటు ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలను నిత్యం అధ్యయనం చేయడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. తల్లులే పిల్లలకు మంచి నడవడి, క్రమశిక్షణ, ధార్మిక విలువలు, దేశభక్తి వంటి సద్గుణాలను అలవర్చే తొలి గురువులని పేర్కొన్నారు. “నేటి బాలలే రేపటి పౌరులు” అనే విషయాన్ని ప్రతి కుటుంబం గుర్తుంచుకుని, భావితరాలకు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ విలువలను అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పంపిణీ చేసిన గీతార్చన పుస్తకాలను ప్రతి రోజూ పారాయణం చేసి ఆధ్యాత్మిక జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి బోయిల చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు బసాల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా సంస్కార శిక్షణ ప్రముఖ్ నాగిరెడ్డి, మండల ప్రఖండ అధ్యక్షుడు అస్కని ఆనంద్, విశ్వహిందూ పరిషత్ జిల్లా, మండల కమిటీ సభ్యులు, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- **కర్ణాటకలోని జలాశయాల నుండి 5 టీఎంసీలు జూరాలకు తరలించాలి**
- **బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్**

**అమరచింత, జూలై 22, (నినాదం):**
వర్షాభావ పరిస్థితుల్లో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో నీటి కొరత ఏర్పడిందని ఎగువ కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులలో ఇప్పటికే నీరు సమృద్ధిగా ఉందని ఆ ప్రాజెక్టుల నుండి నుండి 5 టీఎంసీల నీరు తీసుకొచ్చి జూరాల ఆయకట్టు రైతులకు విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఆత్మకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. జూరాల ఆయకట్టు కింద ఇప్పటికే రైతులు నారుమడులు వేసుకున్నారని సాగునీరు లేక నారుమడులు ఎండిపోతున్న రైతుల సమస్యలు ఏ మాత్రం పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమనాలని ఆయన అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని అక్కడినుండి 5 టీఎంసీల నీరు తీసుకురావడానికి ఏం అభ్యంతరమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డి 6 కాల్వ కింద నారు మడులు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం భావ్య కాదన్నారు. ఆత్మకూరు మండల అభివృద్ధి ఆయన మాట్లాడుతూ మాట్లాడితే జూరాల ఆదరణ బ్రిడ్జి సంగతి ఎత్తుతారని ఎన్నికల ముందు ఎన్ని హామీలు ఇచ్చారు ఎన్ని అమలు చేశారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ ఆరు గ్యారెంటీలు 100 రోజులు పూర్తి చేస్తామన్న మాటలు నీటి మూటలు అయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కి రోజులు దగ్గర పడ్డాయని రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ టౌన్ అధ్యక్షులు మండల సూరి కౌన్సిలర్ పుల్లరి భరత్ కుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆనందు జిల్లా నాయకులు జీన్స్ శ్రీనివాసులు శివశంకర్ మేడపల్లి మాసన్న పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మండల కోఆర్డినేటర్ మీసాల ఉపేందర్**

**పాలకవీడు జూలై 22( నినాదం )**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పాలక వీడు మండలంలోని అన్ని గ్రామాలలో వేగవంతంగా పూర్తి చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలంలోగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ మీసాల ఉపేందర్ కోరారు.బుధవారం ఆయన మండలంలోని బూత్ లలో జరుగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించి పెండింగ్ ఓటర్ జాబితాలు అందించి మాట్లాడారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. బూత్ ల వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు,బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నీమ నాయక్, భూపాల్ రెడ్డి, చరణ్ సింగ్, సూపర్వైజర్ పెరుమాల్ల రమేష్,బిఎల్ఎ లు చంద్రశేఖర్రెడ్డి, ,చంద్రయ్య,వజీద్,నాగేష్,సైదిరెడ్డి,హనుమంతు,సతీష్, దావీదు,వస్య రాజు,రాంబాబు,విక్రమ్,నాగేందర్,సైదులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

- **ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**
- **ఎస్ఐఆర్ ప్రత్యేక సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపు**



**చింతపల్లి, జూలై 22 (నినాదం):**
ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు వెన్నెముక వంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో చిత్తశుద్ధితో పని చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ప్రస్తుతం ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్ -- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ద్వారా అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లను తొలగిం చడం, ఓటరు జాబితాను పారదర్శ కంగా, తప్పులు లేకుండా రూపొందించడం లక్ష్యమని ఆయన వివరించారు. బుధవారం మండల కేంద్రంతో పాటు గోడకొండ్ల, కుర్మపల్లి, సాయిరెడ్డిగూడెం, ప్రశాంతపురం తండా, గడియ గౌరారం, బాలాజీ తండా, బోత్య తండా తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృ తంగా పర్యటించి ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనం తరం మండల కేంద్రంలో నిర్వహించిన అవగా హన సమావేశంలో ఆయన మాట్లా డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో కనీసం 90 శాతం ఓటరు నమోదు జరిగేలా బీఎల్ఓలు, బీఎల్ఏలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలని సూచించారు. ఈ నెల 29వ తేదీలోపు అన్ని గ్రామాల్లో లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.మండలంలోని ప్రశాంతపురి తండా, బోత్య తండా, జరుపల తండా, నర్సింహాపురం, ఉప్పరపల్లి, తిరుమలాపురం గ్రామాల్లో ఇప్పటికే 100 శాతం ఓటరు నమోదు పూర్తి కావడం అభినందనీయమని పేర్కొంటూ, అక్కడి బీఎల్ఓలు, బీఎల్ఏలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన గ్రామాలు కూడా ముం దుకు రావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం తన నియోజక వర్గంలో స్వయంగా ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నా రని, అదే తరహాలో ప్రతి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఓటు విలువ తెలిసిన ప్రతి పౌరుడు అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు సహకరించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్, తహసీల్దార్ పందాల విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఉపసర్పంచ్ ఎండి. రెహానా బేగం, సిద్ధిక్ బాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కొండూరు భవాని పవన్ కుమార్,మాజీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ జెడ్పీటీసీ జంగిటి నరసింహ యాదవ్, ప్రముఖ అడ్వకేట్ కొర్ర రామ్ సింగ్ నాయక్, బీఎల్ఓలు సుంకోజు పద్మావతి, పాల్వాయి మేఘమాల, గోవిందు అంజలి, బీఎల్ఏలు ఎండి. రియాజ్ పాషా, ఎర్ర కిరణ్, గోవిందు రవికుమార్, జీపీఓ నాగయ్య, గ్రామ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులపై ఆక్రమణలు అనధికార

# పార్కింగ్ లను తొలగించాలి

- **సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రహదారి భద్రతా కట్టుదిట్టంగా అమలు చేయాలి**
- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**




**వనపర్తి ప్రతినిధి, జులై 22 (నినాదం)**
జిల్లాలోని జాతీయ రహదారులపై ఆక్రమణలు, అనధికార పార్కింగ్ లను వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుప్రీంకోర్టు జారీ చేసిన రహదారి భద్రతా మార్గదర్శకాల అమలుపై జిల్లా రోడ్డు భద్రతా కమిటీ, జాతీయ రహదారి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమా వేశంలో కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారులపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు, అనధికార పార్కింగ్‌కు అవకాశం లేకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. రహదా రులపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి తిరిగి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని పెద్దమందడి మండలం వెల్టూర్ నుంచి పెబ్బేరు మండలం రంగాపూర్ వరకు జాతీయ రహదారి పరిధిలో ఉన్న అక్రమ ఆక్రమణలు, అనధికార పార్కింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై దాబాలు, వ్యాపార సంస్థల వద్ద అనధికార పార్కింగ్‌ను నియంత్రిం చేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పార్కింగ్ స్థలాలను గుర్తించి సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పార్కింగ్ బేలను ఏర్పాటు చేయాలని వెల్లడించారు. జాతీయ రహదారులకు ఇరువైపులా 20 మీటర్ల పరిధిలో ఎలాంటి ఆక్రమణలు అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎవరైనా ఆక్రమిస్తే వెంటనే తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రహదారుల వెంట ఉన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయా లేదా సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించాలని సూచిం చారు. రోడ్డు భద్రతను మెరుగుపరి చేందుకు నిరంతర నిఘా, ప్యాట్రోలింగ్ నిర్వహించాలని, ప్రమాదకర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఫుడ్ ప్లాజాలు, విశ్రాంతి కేంద్రాల వద్ద కూడా రహదారి భద్రతా ప్రమాణాలను పాటించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. వెల్టూరు, కనిమెట్ట, తోమాలపల్లి ప్రాంతాల్లో అండర్‌పాస్ పనులు మంజూరై రెండు చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని, మరో చోట కూడా వేగవంతం చేయాలన్నారు. కనిమెట్ట వద్ద రహదారి చిన్నగా ఉండడంతో ప్రమాద కరంగా మారిందని, రహదారి సమస్యను త్వరలో పరిష్కరించాలని కోరారు. ముమ్మళ్లపల్లి సర్వీస్ రోడ్డు పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని, మోజెర్ల క్రాస్ రోడ్, పాలెం క్రాస్ రోడ్ వద్ద అండర్‌పాస్ నిర్మించే అవకాశాలను, లేదా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని హై వే అధికారులకు సూచించారు. కొత్తకోట మదర్ తెరిసా జంక్షన్‌లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. కొత్తకోట సమీపంలోని నేషనల్ హైవే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (ఫుడ్ పిరమిడ్ ప్రాంగణం) పార్కింగ్ సౌకర్యాన్ని హైవేపై ప్రయాణించే ప్రజలందరూ వినియోగించుకునే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల పిడి బన్సల్, ఆర్ అండ్ బి ఈఈ పరిమళ, డిటిఓ సురేష్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేసిన

# బీజేపీ నేతలను అరెస్టు చేయాలి



**కరీంనగర్, జూలై 22(నినాదం)**
నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నేతల అరెస్టును నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్‌లో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, సుడా మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేసిన బీజేపీ నేతలు, కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గాయపడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రోత్సాహంతో ఈ దాడులు జరిగాయని ఆరోపించారు. కరీంనగర్‌లో బీజేపీ నేతల అరాచకాలు రోజురోజుకు పెరుగుతున్నాయని విమర్శించారు.నీట్ పేపర్ లీక్ కారణంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని పేర్కొంటూ, ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం బీజేపీ కార్యాలయం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్ రావు, ఆకుల నరసన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు.తర్వాత బీజేపీ కార్యకర్తల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకులను వెలిచాల రాజేందర్ రావు పరామర్శించి, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి



**గోపాల్ పేట, జూలై 22 (నినాదం)**
గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదగిరి తండ్రి ఉడుముల నరసింహ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి వెంట శ్రీధర్ రావు, తిరుపతయ్య, శేఖర్, గ్రామ అధ్యక్షుడు ధర్మయ్య, మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ రాజేష్, రాముడు, కిషోర్, లక్ష్మీనర్సు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు



## ప్రత్యంగిరా అమ్మవారికు ప్రత్యేక పూజలు నిర్వహించిన అరవింద శర్మ.

**ఎల్బీనగర్, జూలై 22,(నినాదం):**
మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ లో నీ ప్రత్యంగిరా అమ్మ వారు నవరాత్రుల్లో భాగంగా అమ్మ వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యంగిరా అమ్మవారు ఎంతో మహిమగల అమ్మవారు అని, అనుకున్న కోరికలను నెరవేర్చుతుందని అన్నారు. మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఆయురారోగ్య లతో ఉండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంద్ర శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్ తదితరులు దర్శించుకున్నారు.

## విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

**పాలకవీడు, జూలై 22 (నినాదం):**



మండలంలోని నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మల్లిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (45) ఎన్ఎస్‌పీ కాలువ లైనింగ్ పనుల్లో జనరేటర్ బాక్స్‌ను తరలిస్తుండగా పైభాగంలోని విద్యుత్ మెయిన్ లైన్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**సిఐ వెంకటేశ్వర్లు**

**మహాదేవపూర్ జులై 22,(నినాదం);**
ప్రజలు చట్టాలను ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని కుదురుపల్లిలో జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు సీఐ, మహదేవ పూర్ ఎస్సై సాంబమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామం లోని ఇల్లు ఇల్లు తనకి నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు పాటించని ఎనిమిది వాహనాలకు జరిమానా విధించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాన్ని నడుపుతున్న ఒక ద్విచక్రవాహణాన్ని సీజ్ చేశారు. అనంతరం గ్రామం లో ఆయన ప్రజలతో మాట్లాడుతూ చట్టాలను గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, గ్రామంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సైలు 35 మంది పోలీసులు పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు.

**కామారెడ్డి రూరల్ జూలై 22 ( నినాదం ) :**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకుని నిరుపేద మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు.ఆరు నెలల క్రితం ముస్తాపూర్ గ్రామ పర్యటన సందర్భంగా గ్రామానికి చెందిన బిట్ల రాజవ్వ అనే మహిళ తాను పూరి గుడిసెలో నివసిస్తున్నానని,తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరింది.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్రావు తప్పకుండా ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో రాజవ్వకు ఇల్లు మంజూరు కావడంతో మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు ఇంటి స్థలంలో ముగ్గు వేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధ్ నారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్,సిద్ధు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్,ఉపసర్పంచ్ రాజు,వార్డు సభ్యులు పెద్దకాంతం, బాలమణి, రజిత,రవి, సంగయ్య, గ్రామ కార్యదర్శి సుబ్బారావు,బిట్ల లింగం,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ల వృత్యంతర శిక్షణ తరగతులను పరిశీలించిన డీఈవో

**అమరచింత, జూలై 22, (నినాదం):**
పెద్దమందడి మండలం బలిజపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు నిర్వహిస్తున్న మండల సెకండరీ ఉపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ల వృత్యంతర శిక్షణ తరగతులను జిల్లా విద్యాధికారి యాదయ్య, శిక్షణ ఆర్డీవో రంజిత్ రెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవ తరగతి ఎఫ్ ఎల్ ఎన్ లో రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మూడవ స్థానంలో ఉండడం అభినందనీయమని అన్నారు. చేసినందుకు వారు అభినందించారు. మరింత కృషి మొదటి స్థానంలోకి రావాలని సూచించారు. శిక్షణ జరుగుతున్న తీరు వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను అటల్ టింకరింగ్ ల్యాబ్లో పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారినీ మంజులత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



గురువారం । తెలంగాణ
23 జూలై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## చౌడమ్మకు రూ.2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ

**అందజేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**

**పెబ్బేరు, జులై 22 (నినాదం):** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద మహిళకు మెరుగైన వైద్య చికిత్స అందేలా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చొరవతో రూ.2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరైంది. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన ఎరుకలి చౌడమ్మ వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించాలని చేసిన విజ్ఞప్తికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రూ.2,50,000 విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుధవారం పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎల్లప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ అవసరమైన సమయంలో తక్షణ సాయం అందించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంతం దయాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, మాజీ సర్పంచులు వెంకటేష్, సాగర్, సురేందర్ గౌడ్, బుర్రమోని రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**చింతపల్లి, జులై 22 (నినాదం)** మండలంలోని గొడుకొండ్ల గ్రామానికి చెందిన నూకల భూషణ్ –వరలక్ష్మి ల కుమారుడు మణిహారి ప్రథమ జన్మదిన వేడుకలను ఎస్ ఎస్.కన్వెన్షన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బొడ్డు గోపాల్ గౌడ్,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన మాజీ సర్పంచ్..

**బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత**


**అశ్వాపురం,జూలై 22(నినాదం):** మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన దేరంగుల రామస్వామి మృతి పట్ల మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రామస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, తాను ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మానవత్వానికి నిదర్శనంగా మృతుడి కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5,000 నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని దేరంగుల రామస్వామికి ఘనంగా నివాళులర్పించారు.



## కొత్తకొండలో మార్నింగ్ వాక్..

**ప్రజలతో మమేకమైన మంత్రి పొన్నం ప్రభాకర్**

**భీమదేవరపల్లి జూలై 22 (నినాదం):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు. గ్రామంలోని వీధులు, కాలనీల్లో కాలినడకన పర్యటించిన మంత్రి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని వినతులను స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన మంత్రి, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ మార్నింగ్ వాక్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

**-ప్రజా సంఘాల నాయకులు పిలుపు**



**వనపర్తి ప్రతినిధి, జులై 22 (నినాదం):** స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు డిమాండ్ చేశారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు వ్యతిరేకంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత మార్కెట్ ఎదురుగా సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమెరికా, యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్డమ్, న్యూజిలాండ్ తదితర దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భారత వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పాడి పరిశ్రమ, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, సూక్ష్మ--చిన్న--మధ్య తరహా పరిశ్రమలు, దేశ ఆహార భద్రతకు తీవ్రమైన ముప్పు అని వారన్నారు. భారీ సబ్సిడీలు పొందిన విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు భారత మార్కెట్లను ఆక్రమించడంతో, దేశీయ పంటలకు గిట్టుబాటు ధరలు పడిపోవడం, రైతుల జీవనోపాధి నాశనం కావడం, విత్తనాలపై బహుళజాతి కంపెనీల గుత్తాధిపత్యం పెరగడం, నిరుద్యోగం పెరుగుదల వంటి పరిణామాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ ఒప్పందాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతులను సమీకరించి పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్, ప్రజా సంఘాల నాయకులు డి.కురుమయ్య, ముత్యాలు, బాలస్వామి, మద్దిలేటి, వెంకటేష్, రాజు, వెంకన్న, రాజశేఖర్, కార్మికులు, రైతులు పాల్గొన్నారు.





# యాప్రాల్ దొంగతనం కేసులో పురోగతి

**ఇంటి దొంగ అరెస్ట్.. భారీగా బంగారు ఆభరణాలు, రికవరీ.**

**జవహర్ నగర్, జులై 22 (నినాదం):** తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను జవహర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని జవహర్ నగర్ ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఈ నెల 11వ తేదీన అర్ధరాత్రి సమయంలో యాప్రాల్ లోని సాయి కృష్ణ ఎన్‌క్లేవ్‌లో ఉన్న ఒక ఇంటి ప్రధాన ద్వారం పక్కన ఉన్న కిటికీ గాజును తొలగించి దొంగలు లోపలికి ప్రవేశించారు. ఇంట్లోని లాకర్‌ను పగులగొట్టి 32 తులాల బంగారం, 270 తులాల వెండి, 5 తులాల ప్లాటినం ఆభరణాలతో పాటు యాపిల్ మ్యాక్‌బుక్ ఎయిర్ ల్యాప్‌టాప్, ఖరీదైన వాచ్‌లు, నగదు రూ.4,50,000/- మరియు ఇతర విలువైన వస్తువులను అపహరించుకెళ్లారు. ఈ దొంగతనంపై కేసు నమోదు



(సీఆ ర్ .సీశీ.1038/2026) చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, జూలై 22న ఏ -1 మగెడ సత్యనారాయణను అరెస్టు చేశారు. నేరస్తుల వివరాలను ఎస్హెచ్ఓ వెల్లడించారు.ఏ -1 (అరెస్టయిన వ్యక్తి): మగెడ సత్యనారాయణ (43), వృత్తి: ఎలక్ట్రీషియన్ ప్లంబర్, నివాసం: బిజెర్ నగర్, జవహర్ నగర్.ఏ -2 (పరారీలో ఉన్న వ్యక్తి): మాణక్ చంద్. నిందితులు రాత్రి వేళల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తిస్తారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు తాము వాడే వాహనాల నెంబర్ ప్లేట్లను తొలగిస్తారు. ఐరన్ రాడ్ల సహాయంతో తాళాలు పగులగొట్టి, దొంగతనానికి పాల్పడుతున్నారు. ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు కొన్ని చోట్ల సీసీటీవీ డీవీఆర్ బాక్సులను కూడా తీసుకెళ్లారు. స్వాధీనం చేసుకున్న సొత్తు: నిందితుడి ఒప్పుకోలు మేరకు పోలీసులు క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు: బంగారు ప్లాటినం ఆభరణాలు / చైన్6 ఖరీదైన రిస్ట్ వాచ్‌లు తాళాలు పగులగొట్టేందుకు ఉపయోగించిన 2 ఐరన్ రాడ్లు 2 సీపీ ప్లస్ డీవీఆర్ బాక్సులుపలు కేసుల్లో ప్రమేయం:ఈ ఇద్దరు నిందితులు జవహర్ నగర్, కీసర, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నారు. ప్రస్తుతం ఏ -2 మాణక్ చంద్ పరారీలో ఉన్నాడని, అతన్ని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. సీనియర్ అధికారుల పర్యవేక్షణలో జవహర్ నగర్ డీఐఎం . శ్రీనివాస్ సిబ్బంది ఈ కేసు దర్యాప్తును విజయవంతంగా పూర్తి చేశారు.

# విద్యార్థులపై లాఠీచార్జి బీజేపీ నియంతృత్వానికి నిదర్శనం

**తల్లాడ, జులై 22(నినాదం)** తల్లాడ మండల కేంద్రంలో ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ సిపిఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో రింగ్ రోడ్ సెంటర్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు శాంతియుతంగా చేపట్టిన పార్లమెంట్ మార్చ్‌పై కేంద్ర పోలీసు బలగాలు లాఠీచార్జి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఖండించారు. 2014 నుంచి ఇప్పటివరకు బీజేపీ పాలనలో అనేక పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు చోటుచేసుకున్నాయని, కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఈ ఏడాది నీట్ పరీక్షా లీకేజీ కారణంగా సుమారు 32 లక్షల మంది విద్యార్థులు తీవ్ర అనిశ్చితికి గురయ్యారని, పలువురు విద్యార్థులు




ప్రాణాలు కోల్పోయిన కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరుతూ పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పట్టించుకోకుండా, అనంతరం ఆయనను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన న్యాయమైన పోరాటంపై లాఠీచార్జి చేయడం బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని, ఈ చర్యను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు చలమాల విట్టల్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, కొలికపోగు సర్వేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, వేలాద్రి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి రగిలించిన మహనీయుడు దాశరథి

**ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్**

**వనపర్తి ప్రతినిధి, జులై 22 (నినాదం)** తెలంగాణ సమాజంలో జాగృతి రగిలించిన మహనీయుడు, అగ్నిధార పేరుతో తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని నింపిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులని ప్రజావాగ్గేయ కారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో దాశరథి 102 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే పద్యాలు రాయడం మొదలుపెట్టిన ఆయన భాగస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా తన రచనలు కొనసాగించాలని చెప్పారు. తరతరాలుగా బూజు పట్టిన నిజాం పాలనపై సమరనాదం పూరించారని, నా పేరు ప్రజా కోటి.. నా ఊరు ప్రజావాణి అన్న కవితా మూర్తి దశరథి తన కవిత గేయాలతో చైతన్య పరచాలని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని పదును



పెట్టిన దశరథి పదునైన మాటలు, మాటలతో ప్రజలను చైతన్య చేసి జైలు జీవితం అనుభవించాడన్నారు. కవులు ప్రజల కోసమే తన కవిత్వాన్ని రాయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ కవితలు కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరి రాజా చారి, నాయకంటి నరసింహ శర్మ, గంధం నాగరాజు, చింతకుంట కురుమయ్య, బాలేమియా, శ్రీనివాసులు శెట్టి, రంగస్వామి, బీసన్న, శేఖర్, జగపతిరావు, సూర్యనారాయణ చారి, చిలుక సత్యం, ఉత్తరయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



**ఘనంగా దాశరథి కృష్ణమాచార్య జయంతి**

**జమ్మికుంట :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం మహాకవి దాశరథి కృష్ణమాచార్య 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మహాకవి దాశరథి కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ , అధ్యాపకులు మహాకవి దాశరథి చేసిన ప్రజా చైతన్య రచనలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బీ.రమేష్ , వైస్ – ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఓదెలు కుమార్ , తెలుగు విభాగాధిపతి డాక్టర్ శ్యామల, డాక్టర్ పీ. స్వప్న, డాక్టర్ గణేష్ , డాక్టర్ రాజేంద్రం, డాక్టర్ రాజకుమార్ , ఉమాకిరణ్ , కిరణ్ కుమార్ , డాక్టర్ ఎంబాడి రవి, మమత, డాక్టర్ సుష్మ, రమేష్ , ప్రశాంత్ , సుధాకర్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్‌కు భారీ షాక్..

**బీఆర్ఎస్‌లోకి 'పెద్దపులి' కిషన్, 200 మంది కార్యకర్తలు**

**రాజేంద్రనగర్, జులై 22( నినాదం):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు సమక్షంలో పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దపులి కిషన్: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, ఖానాపూర్ నాయకుడు తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు.నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది కార్యకర్తలు గులాబీ దళంలో చేరారు.

**సమష్టిగా ముందుకు సాగుదాం: బీఆర్ఎస్ పిలుపు**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కొత్తగా చేరిన కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ మైనారిటీ ఇన్‌చార్జి షేక్ ముక్తార్, నార్సింగి సర్కిల్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, మల్లేష్, మహిపాల్, చిరంజీవి, మహేష్, దేవదాస్, రవీందర్, శంకర్, అవిదాస్, యాదయ్య, ప్రతాప్, నవీన్, ఆరిఫ్, ప్రదీప్, ప్రసాద్, ప్రకాష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భద్రాసేన్**



**పెబ్బేరు, జూలై 22 (నినాదం):** వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళా శాల ప్రిన్సిపాల్ భద్రాసేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భద్రాసేన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం, వర్షపాతం పెరుగుదలకు చెట్లు దోహదపడతాయని తెలిపారు. కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటిని సంరక్షించి పెంచే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని సూచించారు. విద్యార్థులు ప్రతి సంవత్సరం కనీసం ఒక మొక్కను నాటి దానిని చెట్టుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సి. కృష్ణయ్య, కృష్ణకుమారి, వెంకటలక్ష్మి, శిల్ప, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం కళాశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించేలా ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## నీట్ పరీక్ష లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

**టీవీయూవీ జిల్లా అధ్యక్షుడు రాంపూర్ అజయ్**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 22 (నినాదం) :** నీట్ పరీక్ష లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) జిల్లా అధ్యక్షుడు రాంపూర్ అజయ్ డిమాండ్ చేశారు. టీవీ యూవీ కార్యాల యంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకల వల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆయన ఆరోపించారు. సుమారు 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టినందుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) పేరుతో విద్యను కేంద్రీకరించడం, పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించడం వల్లే ఇలాంటి ప్రశ్నపత్రాల లీకేజీలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను రద్దు చేసి, పారదర్శకమైన, విశ్వసనీయమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలకు అవకాశం కల్పించాల్సిన ప్రభుత్వం, నిరసనకారులపై బలప్రయోగానికి దిగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. లాఠీచార్జ్‌కు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నీట్ పరీక్షల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాంపూర్ అజయ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో టీవీయూవీ నగర అధ్యక్షుడు సుభాష్‌తో పాటు నాయకులు చంద్రకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపి పూర్వ విద్యార్థికి 20 వేల చెక్కు అందచేత



**కమలాపూర్, జులై 22 (నినాదం)** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో 2019 నుండి 2024, 5వ తరగతి నుండి 10 తరగతి వరకు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి మాసం పెల్లి సాయి తేజ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ అండర్ 20 విభాగంలో జూన్ నెలలో హైదరాబాదులో నిర్వహించిన పోటీలలో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఇటీవల యూపీ రాష్ట్రంలోని ఆగ్రాలో జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 19 విభాగంలో క్రికెట్ పోటీలో సాయి తేజ పాల్గొని ప్రతిభ చాటి బెస్ట్ ఫల్డర్ అవార్డు దక్కించుకున్నట్లు ప్రిన్సిపాల్ డా తాడూరి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంజెపి బీసీ గురుకుల సొసైటీ తరఫున విద్యార్థిని అభినందిస్తూ ప్రోత్సాహకంగా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ బుధవారం 20వేల రూపాయల చెక్కును సాయి తేజకు అందజేశారు. మంత్రి విద్యార్థి యొక్క ప్రతిభను ప్రశంసిస్తూ రాబోయే రోజుల్లో అతను భారతదేశ జట్టుకు ఆడాలని, అలాగే ఐపీఎల్ వంటి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థికి అన్నివేళలా ప్రభుత్వం తరఫున సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి జి తిరుపతి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్సిఓ మోతె రాజకుమార్, కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## అశ్వాపురంలో స్కూల్, కాలేజీ వాహనాలపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ సిహెచ్ ఎల్లయ్య**




**అశ్వాపురం, జూలై 22:(నినాదం):** విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో బుధవారం స్కూల్, కాలేజీలకు చెందిన వాహనాలపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అశ్వాపురం సీఐ సిహెచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో పలు భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల,ఫిట్‌నెస్ సర్టిఫికెట్, బీమా (ఇన్సూరెన్స్), రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ), పర్మిట్, కాలుష్య నియంత్రణ (పీయూసీ) సర్టిఫికెట్‌లిలి తదితర పత్రాలను తనిఖీ చేశారు. అలాగే వాహనాల్లో లిలిఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, అత్యవసర నిష్క్రమణ ద్వారం (ఎమర్జెన్సీ ఎగ్జిట్), స్పీడ్ గవర్నర్‌లిలి వంటి భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్స్‌లు, అర్హతలు, అనుభవాన్ని కూడా అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ సిహెచ్ ఎల్లయ్య మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లకు సూచించారు. వాహనాల్లో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించరాదని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే స్కూల్, కాలేజీ వాహనాలపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గురువారం । తెలంగాణ
23 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన మండల కోఆర్డినేటర్ సురభి రాజేష్

**ములకలపల్లి జూలై 22 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు డిజిటలైజేషన్ ప్రక్రియను ములకలపల్లి మండల కాంగ్రెస్ బీ ఎల్ ఏ కోఆర్డినేటర్ సురభి రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ములకలపల్లి మండలం లో సుమారు 80 శాతం పూర్తయిందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గుంటూరు సాయి, 18, 19 బూత్‌ల బిఎల్ఏ లు చేకుర్తి రామాచారి, షేక్ జానీ, బిఎల్ఓ సంధ్య పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 22 (నినాదం) :**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తాలో బుధవారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నివాసం వద్ద అరాచకం సృష్టించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసినట్లు తెలిపారు. కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఒకప్పుడు ఆప్ పార్టీ సోషల్ మీడియా వాలంటీర్ గా పని చేశాడని గుర్తు చేశారు. ఒకవైపు ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రహానికి నిలబడితే, కాంగ్రెస్ మాత్రం అధికారం కోసం అరాచక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. దేశ ప్రధాని మోదీ అభివృద్ధి పాలన చూడలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. కాక్రోచ్ పార్టీకి మద్దతు తెలుపుతున్న నాయకులంతా దేశద్రోహులేనని ధ్వజమెత్తారు. దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్ చుగ్ గతంలో జాతీయ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టడంతో, ఆయనపై జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదయిందని తెలిపారు. కాక్రోచ్ పార్టీకి మద్దతు తెలిపే ప్రతి ఒక్కరూ బంగ్లాదేశ్ కి పాకిస్తాన్ కి మద్దతు తెలుపుతూ దేశ వ్యతిరేకులుగా మిగిలిపోతున్నారన్నారు. మమతా బెనర్జీ, స్టాలిన్, అద్దంకి దయాకర్,ప్రకాష్ రాజ్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది హిందూ వ్యతిరేకులు ఏకమవుతున్నారని చెప్పారు. నీట్ పరీక్ష పేరుతో ఢిల్లీలో అరాచకం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీట్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యార్థుల పాఠ్యాంశాల్లో అక్బర్, ఔరంగజేబు వంటి వారి చరిత్రను తొలగించినందుకా అని అన్నారు. అంతకు ముందు పోలీసులు దిష్టి బొమ్మ దహనాన్ని అడ్డుకోవడంతో కొంత తోపులాట జరిగింది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కర్ లక్ష్మీనారాయణ, నాగోల్ల లక్ష్మీనారాయణ,సుధీర్,ఇప్పకాయల కిషోర్, చింతకాయల రాజేందర్, బెల్లాల్ శశాంక్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, సునీత, బంటు ప్రీతి, మండలాధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### డంపింగ్ యార్డు ఎత్తివేసేంతవరకు

# పోరాటం ఆగదు

- మాజీ ఉప సర్పంచ్ రావల్ కోల్ నర్సింహ్మా గౌడ్
- 26వ తేదీన జరిగే సదస్సును జయప్రదం చేయండి
- 12వ రోజుకు చేరిన పాదయాత్ర



**జవహర్ నగర్, జూలై 22 (నినాదం):**
ప్రాణాలైనా అర్పిస్తాం కానీ, జవహర్ నగర్ డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి ఎత్తివేసేంతవరకు పోరాటం ఆపేది లేదని జవహర్ నగర్ మాజీ ఉపసర్పంచ్, పోరాట కమిటీ గౌరవ సలహాదారుడు రావల్ కోల్ నర్సింహ్మా గౌడ్ స్పష్టం చేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బుధవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ నందమూరి నగర్‌లో రావల్ కోల్ నర్సింహ్మా గౌడ్ అధ్యక్షతన ఈ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో రాంకీ సంస్థ వేస్తున్న చెత్త వల్ల ఉత్పన్నమవుతున్న దుర్వాసన, కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం, వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు మంచి, ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం అందరూ స్వచ్ఛందంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. డి.ఎన్.ఆర్. ఫంక్షన్ హాలులో జరగబోయే 'పర్యావరణం – మేధావుల సదస్సు'ను ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కోశాధికారి (ఐ.ఎఫ్.టి.యు) పి. శివబాబు, కో-కన్వీనర్లు తోటపల్లి శంకర్ (సిపిఐ), శివన్నారాయణ (సిపిఎం), నగేష్, బహుజన సత్తా నాయకులు, సర్పంచుల సంఘం నాయకుడు బండకింది సింగరయ్య గౌడ్, పిఓడబ్ల్యూ (విముక్తి) నాయకురాలు పెర్క సునీత, పిఓడబ్ల్యూ నాయకులు జయసుధ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## శివపురి కాలనీలో నూతన సి.సి. రోడ్డు పరిశీలన

**బాలాజీ నగర్ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా బాక్స్ డ్రెయిన్ నిర్మాణం**



**రాజేంద్రనగర్, జులై 22 (నినాదం):**
నార్సింగి సర్కిల్ పరిధిలో రోడ్ల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ , బుధవారం మంచిరేవుల శివపురి కాలనీ, గ్రీన్‌లాండ్స్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. 'వన్ డే – వన్ వార్డ్' ప్రోగ్రామ్‌లో భాగంగా శివపురి కాలనీ వాసులు తమ ప్రాంతంలో ఎదురవుతున్న రవాణా ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ, నూతన సి.సి. రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన అధికారులు ప్రతిపాదిత సి.సి. రోడ్డు స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సాంకేతిక వివరాలను సేకరించారు. ఈ సందర్భం గా అధికారులు మాట్లాడుతూ... కాలనీ వాసుల దశాబ్దాల కలను నెరవేరుస్తూ, వర్షాకాలంలో రాకపోకలకు ఎదురవు తున్న బురద ఇబ్బందులను తొలగించ డానికి త్వరలోనే నూతన సి.సి. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి, నిధుల మంజూరు కోసం ఉన్నతా ధికారులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు. బాలాజీ నగర్‌లో ఏళ్లుగా వేధిస్తున్న వర్షపు నీటి నిల్వ (ముంపు) సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కా రం లభించనుంది. ఈ పర్యటన లో స్థానిక మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**తొర్రూరు, జూలై 22 (నినాదం):**
బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మెడికేర్ హాస్పిటల్ సహకారంతో మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బంగారు రమేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. సుమారు 120 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన మెడికేర్ హాస్పిటల్, బాలవికాస సంస్థకి కృతజ్ఞతలు తెలియజేశారు. మన గ్రామానికి సేవలు అందించడమే కాకుండా వారి ఆస్పటల్ కి వచ్చిన వారికి కూడా ఉచితంగా షుగర్,బీపీ పరీక్షలు చేస్తామని, ఓపి ఫీజు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ నర్కుటి రాము,సిబ్బంది కీర్తి,శిరీష బాలవికాస కోఆర్డినేటర్ ఎం. శోభారాణి, ఎం.సరిత,వార్డు మెంబర్ గణేష్,జీవన్, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## నూతన మోటర్ ఏర్పాటు చేసిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

**ములకలపల్లి, జూలై 22 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామపంచాయతీ లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి. నూతన మోటర్ ఏర్పాటు చేసి త్రాగునీటి కష్టాలు తీర్చారు. గ్రామంలోని తాగునీటికి ఇబ్బంది ఏర్పడింది అని తెలియపరచగా. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ నూతన మోటర్ కొని వేయించారు. బుధవారం నూతన మోటర్‌ను ప్రారంభించి నీటి పరీక్ష నిర్వహించారు. పైపు ద్వారా పుష్కలంగా నీరు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ. గ్రామ ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని ఇకపై ఎలాంటి నీటి ఇబ్బంది ఉండదు అని ప్రతి ఇంటికి సరిపడా తాగునీరు సరఫరా చేస్తాం అని అన్నారు. నూతన మోటర్ ఏర్పాటుతో తమ కష్టాలు తీరాయని గ్రామస్తులు సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శాస్త్ర పోయిన వెంకటేశ్వర్లు,ఈర్ల రాజు,బత్తుల శ్రీను ఈర్ల బాబురావు,బత్తుల సత్యనారాయణ యువకులు రింగు బాలు,వేముల రాజా,దేవుళ్ళ సీమోను,ఈర్ల ప్రేమ కుమార్ తదితర గ్రామస్తులు యువకులు పంచాయతీ పాల్గొన్నారు.

# విద్యార్థుల రక్తం చూడడమేనా దేశభక్తి..?





**కామారెడ్డి రూరల్ జూలై 22 ( నినాదం ) :**
నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీపై ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు. యువతపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అలాగే లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకుల అరెస్టులను కూడా ఆయన తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్ గేట్ వద్ద జాతీయ రహదారి-161పై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన కేంద్ర ప్రభుత్వం తన వైఫల్యాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తోంది. నీట్ పేపర్ లీకేజీ వంటి ఘటనలు దేశ విద్యా వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అనుమానాలను కలిగిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపింది. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తుంది అని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్కుమార్,మారేడి కృష్ణారెడ్డి,నాయకులు వకీల్ రాంరెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇమ్రోజ్,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యంపై దాడి**
**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.**

ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై పోలీసుల చర్యలు,అరెస్టుకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు బుధవారం రోజు హైదరాబాద్‌లో నిర్వహించిన రాజ్‌భవన్ ముట్టడి. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ వైపు వెళ్తున్న షబ్బీర్ అలీని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష స్వరాన్ని అణచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలపై తన పోరాటాన్ని ఎప్పటికీ ఆపదని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు,బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ఉద్యమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా పేటలో ధర్నా**

**నారాయణపేట ప్రతినిధి :** ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన శాంతియుత నిరసనపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, అనంతరం నిరసన వ్యక్తం చేస్తూ ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ధర్నా నిర్వహించిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జాతీయ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్యార్థుల పక్షాన నిలిచిన రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్ట్ చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ యువతకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జిల్లా విజయ నాయక్, అసెంబ్లీ ప్రెసిడెంట్ హరీశ్వర్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ మెంబర్ అన్వర్ అసెంబ్లీ సెక్రటరీ కార్తీక్ రెడ్డి నారాయణపేట మండల్ ఇన్చార్జ్ అప్రోచ్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

**కేంద్ర ప్రభుత్వ తీరును ఖండించిన అలసకని శరభేశ్వరరావు**

**కోదాడ :** ఢిల్లీలో రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం క్రాస్‌రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అలసకని శరభేశ్వరరావు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, మృత విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం, రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచులు పాలకి సురేష్, మందుల నాగయ్య, హాజీ నాయక్, పీఏసీఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరు సూర్యం, కొత్త రఘుపతి, ఇర్ల సీతారాం రెడ్డి, తొండపు సతీష్, గంగవరపు లక్ష్మణరావు, కుక్కడుపు నాగరాజు, హసన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

**రాహుల్ గాంధీ అరెస్టు ఖండించిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**



**కల్వకుర్తి :** ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని పడకల్ గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నాలు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల సమస్యలు, పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించిన నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజల తరఫున పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను అణచివేయాలని ప్రయత్నించడం ద్వారా ప్రజల గొంతును మూయలేరని, ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపకుండా నిరసనలను అణచివేయడం సరైన విధానం కాదని వారు అభిప్రాయపడ్డారు.

**గుండాలలో కాంగ్రెస్ నాయకులు నిరసన**

**గుండాల :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్కే ఖదీర్ విమర్శించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గుండాల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్కే ఖదీర్ మాట్లాడుతూ, ప్రజల తరఫున, ముఖ్యంగా విద్యార్థుల హక్కుల కోసం నిలబడిన నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉందా అనే సందేహాలు తలెత్తుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుర్రం పుష్పరాజ్, మండల నాయకులు వంకుడోత్ బీకోజీ, వంకుడోత్ రమేష్, బూక్య శ్రీను, నూనావత్ రవి, బొర్రా వెంకటేశ్వర్లు, వార్డు సభ్యుడు జె. వీరన్న, ఎస్కే ఇస్రార్, బొంగు చంద్రశేఖర్, పల్లపు రాజేష్, బానోత్ నరేందర్, సూరబాక కిషన్, అరెం నరసింహారావు, పూనెం వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా నాయకుడు మండలోజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**మోదీ దిష్టిబొమ్మ దహనానికి యత్నం, పోలీసుల అడ్డగింత**

**పెబ్బేరు :** నీట్ ప్రశ్నాపత్రాల లీక్ వ్యవహారం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్తారోకో చేపట్టిన కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాసు గౌడ్ మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రాల లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోందన్నారు. ఈ ఘటన కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ అరెస్టును కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను అణచివేయడం సరికాదని పేర్కొన్నారు.
కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయం చేయొద్దని డిమాండ్ చేశారు. ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








గురువారం । తెలంగాణ
23 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## ఘనంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్, జులై22(నినాదం)**
తెలంగాణ చౌక్‌లో భారీ కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం నగరంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంలో వినోద్ కుమార్ కీలక పాత్ర పోషించారని అన్నారు. స్మార్ట్ సిటీ జాబితాలో లేని కరీంనగర్‌కు కేంద్ర ప్రభుత్వంతో పోరాడి, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో స్మార్ట్ సిటీ హోదా సాధించారని పేర్కొన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి నగర అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. వినోద్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేన మధు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, యూసుఫ్, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, వాల రమణారావు, ఐలేందర్ యాదవ్, అజిత్ రావు, సదానంద చారి, మాజీ జడ్పీ సహాయ సభ్యుడు జమీలుద్దీన్, బీఆర్ఎస్ మైనార్టీ నగర అధ్యక్షుడు షౌకత్ అలీ, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర యువజన ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సంపత్‌రావు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత పై అవగాహన

**మునుగోడు, జులై 22 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల పరిధిలోని ఎం జె పి టి స్కూల్లో బుధవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మథ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఇన్‌స్పెక్టర్ మన్మథ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా ాపాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీటుబెల్ట్ వినియోగించాలని, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. అలాగే రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు గుర్తులను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా క్యాబినెట్ ప్రమాణ స్వీకార వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 22 (నినాదం) :**
ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణా రెడ్డి, ఏజీఎం శివాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజీఎం శివాజీ పటేల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలల్లో క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించడం వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం తో పాటు ప్రజాస్వామ్య పద్దతిలో ఎలా ఎన్నికలు జరుగుతాయో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ఎన్నికల వలన విద్యార్థులకు ఉత్తమ నాయకత్వ లక్షణాల గురించి వివరించారు. ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలుపగా, ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులందరికీ అభినందించారు. హెడ్ బాయ్ గా 9వ తరగతి విద్యార్థి సుకుమార్, హెడ్ గర్ల్ గా 9వ తరగతి విద్యార్థిని సహస్ర డిప్యూటీ, హెడ్ బాయ్ గా రాహుల్, డిప్యూటీ హెడ్ గర్ల్ గా మాల్యద, జూనియర్ హెడ్ బాయ్ గా రాజ్ ప్రణవ్, జూనియర్ హెడ్ గర్ల్ గా దీక్షిత ని అభినందించారు. నారాయణ విద్యా సంస్థల మెరుగైన విద్యతో పాటు, విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. వేడుకల్లో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజని కుమారీ, పాఠశాల జెడ్ సీవో రాకేష్, ఏవో నవీన్, ఎలక్షన్ ఇంచార్జ రాజేశ్వర్, డీన్ సంతోష్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్, మీనాలు పాల్గొన్నారు.

## విద్యతో పాటు చట్టాలపై అవగాహన కూడా అవసరం

**భిక్కనూర్, జూలై 22 (నినాదం)**
విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కామారెడ్డి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సెషన్స్ జడ్జి నాగరాణి అన్నారు. బుధవారం భిక్కనూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఫ్ఐఆర్ ఆగిపోవడం వెనుక
# అసలు కుట్ర ఏమిటి..!?

- గిరిజనేతరుడ్ని కాపాడుతున్న 'అదృశ్య హస్తం' ఎవరిది?
- చట్టం సామాన్యుడికే చురకత్తా..! లీడర్లకు రక్షణ కవచమా..?
- కొత్త తహసీల్దార్ ఏం చేయబోతున్నారు..




**దమ్మపేట జూలై 22(నినాదం):**
దమ్మపేట రెవెన్యూ విభాగంలో వెలుగుచూసిన 'పెద్దగొల్లగూడెం సర్వే నెం. 385/54 భూ కుంభకోణం' రోజుకో మలుపు తిరుగుతూ తీవ్ర సంచలనంగా మారుతోంది. బతికున్న రైతు మళ్ళా సత్యంను చనిపోయి నట్లుగా చూపిస్తూ ఈ వ్యవహా రంలో తప్పు చేసిన ప్రభుత్వ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడినప్పటికీ.. అసలు సూత్రధారి, అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేయించు కున్న అధికార పక్ష నేత నామ సత్యనారాయణపై వాట్సాప్ వేదికగా స్థానిక ఎస్సై కేస్ ఫైల్ అయినట్లు గా గ్రూపులో మెసేజ్ పెట్టి వెంటనే సర్వర్ ప్రాబ్లమ్ అంటూ పెట్టిన మెసేజ్ డిలీట్ చేసి చేయడంతో క్రిమినల్ కేసు ఎఫ్ఐఆర్ నమోదు కాకుండా పోలీస్ స్టేషన్‌లోనే ఫైల్ ఆగిపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ అంకిత్ తాసిల్దారును సస్పెన్షన్ వేటు బాగానే ఉంది కానీ, బతికున్న ఆదివాసీ రైతును కాగితాల్లో చంపేసి, నకిలీ సర్టిఫికెట్లతో సాగించిన ఈ ల్యాండ్ ఫ్రాడ్‌పై పోలీసులకు ఫిర్యాదు అందినా, ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు కాలేదనే ప్రశ్న ఇప్పుడు దమ్మపేట మండలంలో అగ్గి రాజేస్తోంది.

**పోలీస్ స్టేషన్‌లో 'ఫైల్' ఎందుకు ఆగింది..!?**
ఆర్డీవో ఆర్డిఓ క్షేత్రస్థాయి విచారణలో నకిలీ పత్రాల సృష్టి, అక్రమ మ్యుటేషన్ జరిగినట్లు పక్కా ఆధారాలతో తేలింది బతికున్న రైతు మళ్ళా సత్యంను చనిపోయి నట్లుగా చూపిస్తూ. చట్టం ప్రకారం ఇలాంటి ఫోర్జరీ మరియు ల్యాండ్ గ్రాబింగ్ కేసుల్లో తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు కావాలి. కానీ, దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ ప్రక్రియ ముందుకు సాగకుండా బ్రేకులు పడ్డాయి. దీని వెనుక నామ సత్యనారాయణ తనకున్న రాజకీయ అంగబలం, అర్థబలాన్ని పూర్తిగా రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన ఒక సీనియర్ పొలిటికల్ లీడర్ నేరుగా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి, "ప్రస్తుతానికి ఎఫ్ఐఆర్ నమోదు చేయవద్దు.. అంతా మేము చూసుకుంటాం" అంటూ ఒత్తిడి తెచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

**ఎఫ్ఐఆర్ ఆపడం వెనుక ఉన్న 'రాజకీయ వ్యూహం' ఇదే:**
గిరిజనేతరుడు నామ పై పోలీస్ రికార్డుల్లో ఎఫ్ఐఆర్ నమోదైతే జరిగే నష్టాన్ని అంచనా వేసి, పక్కా ప్లాన్ ప్రకారం కేసును తొక్కిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అరెస్ట్ భయం ఫోర్జరీ పత్రాల కేసులో నామ సత్యనారాయణపై నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదయ్యే అవకాశం ఉంది. ఎఫ్ఐఆర్ నమోదైతే పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేయాల్సి వస్తుంది. ఆ పరువు నష్టం నుంచి తప్పించు కోవడానికే ఈ ఒత్తిళ్లు కోర్టు చిక్కులు తప్పించుకోవడం కోసం వ్యూహాలు ఒకసారి ఎఫ్ఐఆర్ నమోదైతే కోర్టు పరిధిలోకి కేసు వెళ్తుంది. అప్పుడు రిజిస్ట్రేషన్ రద్దు కావడం ఖాయం. ఆ చిక్కులు రాకుండా పోలీస్ స్టేషన్ స్థాయిలోనే కథను నడిపిస్తున్నారు. కాలయాపన చేసి కేసును నీరుగార్చడంతో రోజులు గడిచేకొద్దీ ప్రజా బాహుళ్యంలో ఈ ఇష్యూ సల్లబడుతుందని, ఆ తర్వాత లోపాయికారీ ఒప్పందాలతో లేదా బాధితులను బెదిరించి కేసును పూర్తిగా క్లోజ్ చేయవచ్చనేది ఈ పొలిటికల్ రింగ్ రాజా స్కెచ్‌గా కనిపిస్తోంది.

**చట్టం సామాన్యుడికే చురకత్తా.. లీడర్లకు రక్షక కవచమా?**
ఒక సామాన్య గిరిజనుడు చిన్న తప్పు చేసినా అర్ధరాత్రి లాకప్‌లో పెట్టే పోలీసులు.. ఇంత పెద్ద భూ కుంభకోణానికి పాల్పడి, పేద రైతు పొట్టగొట్టిన అధికార పార్టీ నేతపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ఎందుకు జంకుతున్నారని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. చట్టాన్ని రక్షించాల్సిన రక్షక భట నిలయాలు.. ఇలా పొలిటికల్ లీడర్ల ఒత్తిళ్లకు లొంగిపోతే సామాన్యుడికి న్యాయం ఎక్కడ దొరుకుతుందని మండిపడుతున్నారు. కేవలం రెవెన్యూ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేసి, అసలు దొంగ అయిన నామ సత్యనారాయణను ఎఫ్ఐఆర్ లేకుండా కాపాడటం వెనుక ఉన్న ఆ 'అదృశ్య హస్తం' ఎవరిదో జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**కొత్త తహసీల్దార్ ఏం చేయబోతున్నారు?**
ఒకపక్క పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు కాకుండా పొలిటికల్ మేనేజ్‌మెంట్ నడుస్తుంటే.. నూతన తహసీల్దార్ మద్దినేని మురళి ఈ వివాదాస్పద సర్వే నెం. 385/54 ఫైల్‌ను ఎలా డీల్ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఆయన ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌పై తిరగదోడి, పోలీసులకు అధికారికంగా క్రిమినల్ ఫిర్యాదు పంపుతారా? లేదా ఈ పొలిటికల్ ప్రెజర్‌కు సైలెంట్ అయిపోతారా? అనేది వేచి చూడాలి.

## నాలుగు గదుల్లో రెండు స్కూల్స్ ఎలా నడుపుతారు

**రమణగుట్ట స్కూల్ కు నిధులు కేటాయించకపోతే ఆందోళన - పోతినేని.**



**ఖమ్మం జులై 22(నినాదం):**
ఖమ్మం నగరంలో ముగ్గురు మంత్రులకు సకల సౌకర్యాలతో హెడ్ క్వార్టర్స్ వున్నాయని కానీ దేశ భవిష్యత్తు నిర్ణయించే విద్యార్థులకు చదువు కోవడానికి స్కూల్ బిల్డింగ్ లు లేవని జువీ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మండిపడ్డారు. పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం నగరంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో పేరుకుపోయిన సమస్యలను పార్టీ బృందం పరిశీలన చేసింది. మొదటి వికలాంగుల కాలనీ రజకవీధి లోని శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పరిశీలన చేశారు. అనంతరం రమణగుట్ట లోని నాలుగు గదుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ రజక వీధిలోని పాఠశాల పూర్తిగా శిధిలావస్థలో వుండటం ఫలితంగా ఇక్కడ ఈ స్కూల్ చదువుతున్న 60 మంది విద్యార్థులు రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న రమణగుట్ట నాలుగు గదుల స్కూల్ లో ప్రస్తుతం విద్యాభ్యాసం చేస్తున్నారు అని తెలిపారు. రజక వీధిలోని పాఠశాలకు నిధులు కేటాయించి స్కూల్ ప్రారంభం చేయాలని ఈ ప్రాంత వాసులు పలుసార్లు సంవత్సరాల తరబడి మంత్రులకు, కలెక్టర్ లకు, నవశీ లకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయింది అని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రజక వీధిలోని పాఠశాలకు నిధులు కేటాయించి స్కూల్ ప్రారంభం చేయకపోతే పార్టీ ఆధ్వర్యంలో నవశీ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మరోవైపు రమణగుట్ట స్కూల్ లో కేవలం నాలుగు గదులు మాత్రమే వున్నాయి అని ఇక్కడ దాదాపు 160 మంది విద్యార్థులు చదువుతున్నారు అని ఇక్కడ స్కూల్ లో వారికి సరిపడా సౌకర్యాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ శ్రీ విగ్రహం నుంచి బైపాస్ రోడ్ నుండి మున్నీరు వరుకు రైట్ సైడ్ ప్రాంతంలో కేవలం ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలు వున్నాయి అని హైస్కూల్ లేదు అని వెంటనే ఈ ప్రాంతంలో హై స్కూల్ ఏర్పాటు చేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశ భవిష్యత్తును విద్యా, వైద్యం మాత్రమే నిర్దేశం చేస్తుంది అని అటువంటి ముఖ్యమైన విద్యా రంగానికి తగిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం లేదు అని విమర్శించారు. రేవంత్ రెడ్డి చేతిలో విద్యా శాఖ వుంది అని కానీ విద్యా అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు స్కూల్స్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో వున్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనువాసురావు, మెరుగు సత్యనారాయణ, జబ్బర్, నందిపాటి మనోహర్, దొంగల తిరుపతిరావు, పి రమ్య, బోడపట్ల సుదర్శన్, నాగులు మీరా, ఉపేంద్ర , వజేనేపల్లి శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులపై లాఠీచార్జ్ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం

**బీఎల్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్**




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 22 (నినాదం):**
ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు, యువజనులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఎల్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్‌లో ఉన్న బీఎల్పీ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి భావ వ్యక్తీకరణ స్వేచ్ఛతో పాటు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించిందని అన్నారు. అలాంటి రాజ్యాంగబద్ధ హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులు, యువతపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే చర్య అని విమర్శించారు. విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులు, యువజనులు తమ గళాన్ని వినిపించడం నేరం కాదని దండి వెంకట్ స్పష్టం చేశారు. వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు, లాఠీచార్జ్ లు, అరెస్టులు, బెదిరింపులతో అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య దేశానికి తగదని అన్నారు. విద్యార్థులు, యువజనులపై లాఠీచార్జ్‌కు బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే శాంతియుత నిరసన తెలిపే రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవించి, విద్యార్థి, యువజన సంఘాలతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడులు, నిర్బంధ రాజకీయాలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి చెప్పాలని, ప్రజాస్వామ్యంలో ముఖ్యంగా విద్యార్థులు, యువజనుల స్వరం అణచివేయబడకూడదని దండి వెంకట్ పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీఎల్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ధి రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత, కామారెడ్డి, సిద్దిపేట్, మెదక్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, నిర్మల్ జిల్లా కన్వీనర్ బోదాస్ గణేష్, నిజామాబాద్ నాయకుడు కాంబ్లే మధు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ మారోజు సునీల్ కుమార్‌తో పాటు వివిధ జిల్లాల నాయకులు చిట్యాల పోశవ్వ, డి. పొశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి మన గోర్ బంజారా ఫౌండేషన్ ఆర్థిక చేయుత

**హుజుర్నగర్,(మఠంపల్లి) జులై 22 (నినాదం):**
మానవసేవే మాధవసేవ అని
మన గోర్ బంజారా ఫౌండేషన్ వారు అన్నారు. ప్రతి నెలా చేసే ఆర్థిక సాయంలో భాగంగా,జూలై నెలకు సంబంధించిన ఆర్థిక చేయుతని కాల్వపల్లి తండాకు చెందిన భుక్యా బలరాం నాయక్ వికలాంగుడు తన ఆరోగ్య పరిస్థితి బాగాలేనందున ఫౌండేషన్ తరపున 2,016 రూపాయలు ఆర్థికంగా చేయుత అందించారు.
ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఇది ఆర్థిక సహాయం కాదని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం నైతిక బాధ్యత అని మన చుట్టూ ఉన్నవారు క్షేమంగా ఉంటే మనకు కూడా సంతోషమని ఈ ఫౌండేషన్ తరపున ప్రతి నెలా సహకారం ఆర్థిక సాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా ఫౌండేషన్ సభ్యులు కృష్ణ , దశరథ్, ధన్ సింగ్,పవన్, ఉపసర్పంచ్ బాబ, రమేష్, లచ్చిరాం,రాజా,శంకర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.



## పైపులైన్ పగిలిన పట్టించుకోరా.. కుక్కలు, పందుల స్వైర విహారం

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్**

**ఖమ్మం, జులై 22(నినాదం ):**
మిషన్ భగీరథ పైపులు పగిలి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆరోపించారు. సిపిఐ బృందం బుధవారం కొత్తగూడెం అల్లిపురం రోడ్డులోని కొత్తగూడెం ప్రధాన సెంటర్లో పైపులైన్ పగిలిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ రామాలయం ప్రాంతంలో కొత్తగూడెంకు తాగునీటిని అందించే మిషన్ భగీరథ పైపులైన్ పగిలి ఆరు నెలలు అవుతుందని నిత్యం ఈ రహదారి -వెంట అధికారులు, మున్సిపల్ సిబ్బంది ప్రయాణిస్తున్న ఆ వైపు చూడటం లేదని తెలిపారు. పైపులైన్ లీకై రోడ్లపై మురుగునీరు -నిల్వ ఉంటుందని ఆ మురుగు నీటిలో పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. పైపులైన్ నీరు కూడా కలుషితం -అవుతుందని తెలిపారు. ఆ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొత్తగూడెం అల్లిపురం రహదారి విస్తీర్ణంలో భాగంగా రోడ్డు అసంపూర్తిగా వదిలేసి మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేశారని దీనితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అసంపూర్తిగా రహదారులను నిర్మించడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కనీసం హెచ్చరిక బోర్డ్ లు కూడ ఏర్పాటు చేయలేదన్నారు. అధికారులు, మున్సిపల్ సిబ్బంది తక్షణమే పైపులైన్కు మరమ్మతులు చేపట్టాలని, రోడ్డు -విస్తరణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుడిగ ఉపేందర్, మహేష్, దుగ్గ్యాల రాజు, చింతకాయల నవీన్, ఎస్ కె సైదులు, నాగరాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వసతి గృహల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**

**వనపర్తి ప్రతినిధి, జూలై 22 (నినాదం)**
ప్రభుత్వ వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. వనపర్తి పట్టణంలోని బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకర మైన వాతావరణం కల్పించేలా ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాంనగర్ కాలనీలోని కళాశాల విద్యార్థుల గిరిజన సంక్షేమ హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి ఆహార పదా ర్థాల నిల్వ, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ ఆవరణ, డ్రైనేజీ వ్యవస్థ, మరుగు దొడ్లు, ఇతర వసతులను పరిశీలించారు. హాస్టల్‌లో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని ఆరా తీయగా..140 మంది గాను ప్రస్తుతం 111 మంది విద్యార్థులు ఉన్నారని వార్డెన్‌ను సమాధానమిచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా హాస్టల్‌లో ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని వార్డెన్‌ను ఆదేశిం చారు. మరుగుదొడ్లు, హాస్టల్ గదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని సూచించారు. హాస్టల్ సమీపంలోని నాలా చెత్త, పూడికతో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్ నిరంజన్ ను నాలాను శుభ్రం చేయించి డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సమస్య కూడా లేకుండా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి హాస్టల్‌లో అందుతున్న వసతులు, భోజన నాణ్యత, తాగునీరు, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మధు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ ఉన్నారు.

## సెల్ఫోన్ బ్యాటరీ పేలి బాలుడు మృతి

**నోటితో సెల్‌ఫోన్ బ్యాటరీ కొరకడంతో ఘటన**

**చింతలమానేపల్లి, జులై 22(నినాదం):**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. సెల్‌ఫోన్ బ్యాటరీతో ప్రయోగాలు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో 14 ఏళ్ల బాలుడు మృతి చెందాడు. గూడెం గ్రామానికి చెందిన గణేష్ తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం ఉదయం 9 గంటల సమయంలో తాను వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లగా, తన చిన్న కుమారుడు పాఠశాలకు వెళ్లాడు. ఇంట్లో ఉన్న తన పెద్ద కుమారుడు లోకేష్ (14), 8వ తరగతి చదువుతున్నాడు. ఉదయం సుమారు 9 గంటల సమయంలో సెల్‌ఫోన్ బ్యాటరీతో ప్రయోగాలు చేస్తూ, మొబైల్‌ను చార్జింగ్‌లో ఉంచిన సమయంలో ఆకస్మికంగా సెల్‌ఫోన్ పేలింది. ఈ ప్రమాదంలో లోకేష్ ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో ముఖం మొత్తం తీవ్రంగా దెబ్బతింది. ఆడుకోవాల్సిన వయసులో ఆ బాలుడు చేసిన చిన్న పొరపాటు కుటుంబంలో తీవ్ర సోకాన్ని నింపింది ఇంట్లో ఒక గుర్తు తెలియని బ్యాటరీ కనిపించగా దానితో ఆడుకుంటూ నోట్ తో గట్టిగా కొరికాడు అనుకోకుండా ఆ బ్యాటరీ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద శబ్దం వచ్చింది . ఈ ప్రమాదంలో బాలుడు మొఖం మాంసం ముద్దలుగా అయింది రక్తపు మడుగులో బాలుడు ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే బాలుడిని ఆటోలో సమీపంలోని సిరిపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోని దిందా గ్రామం వద్ద లోకేష్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌటాల సిఐ సంతోష్ ఎస్సై కమలాకర్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ విషాద ఘటనతో గూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## 'తెలంగాణ రక్షణ సేన'లో చేరిన ముసల రామక్రిష్ణ

**కొత్తగూడెం, జులై 22(నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయాల్లో వేగంగా సమీకరణాలు మారుతున్నాయి. ఇందులో భాగంగానే ఆళ్లపల్లి మండలం మార్కోడు గ్రామానికి చెందిన ప్రముఖ వామపక్ష నేత, సీపీఎం మండల కమిటీ సభ్యుడు, కేవీపీఎస్ జిల్లా నాయకుడు ముసల రామక్రిష్ణ ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో తనకంటూ ఒక ప్రత్యేక గురింపు ఉన్న రామక్రిష్ణ సీపీఎంను వీడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



**హైదరాబాద్‌లో కల్వకుంట్ల కవిత సమక్షంలో చేరిక**
పార్టీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన తెలంగాణ రక్షణ సేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో, పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రామక్రిష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ముసల రామక్రిష్ణ**
ఈ సందర్భంగా ముసల రామక్రిష్ణ మాట్లాడుతూ.. కల్వకుంట్ల కవిత నాయకత్వం పట్ల, ఆమె ఆశయాల పట్ల ఉన్న పూర్తి నమ్మకంతోనే తాను తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా భావించి పార్టీ బలోపేతానికి క్రియాశీలకంగా పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. రామక్రిష్ణ చేరికతో ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## ఎల్‌నినో ప్రభావంపై వడ్డేపల్లిలో ప్రత్యేక సమీక్ష సమావేశం

**గద్వాల ప్రతినిధి జూలై 22 (నినాదం)**
వడ్డేపల్లి మండలంలోని ఐకేపీ సమావేశ మందిరంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి రెడ్డప్ప అధ్యక్షతన మండల స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు, పంటల పరిస్థితులు, పశువుల మేత కొరత, తాగునీటి సమస్యలు, ప్రజారోగ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను సమీక్షిస్తూ, పంటల సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అలాగే పశువులకు మేత అందుబాటు, తాగునీటి సమస్యల పరిష్కారం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో జూలై 23, 24 తేదీలలో మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల అధికారుల సమక్షంలో గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించి రైతులకు ఎల్‌నినో ప్రభావం, పంటల నిర్వహణ, నీటి వినియోగం, పశుసంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి రెడ్డప్ప, వడ్డేపల్లి ఎమ్మార్వో, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, మండల వ్యవసాయ అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, ఎంపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పాల్గొన్నారు.